ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

మంగళవారం 30 ఏప్రిల్ 2024 | 5





నేను మీ పవర్ స్టార్‌ని : పిఠాపురం రోడ్ షోలో ప్రజలకు నమస్కరిస్తున్న పవన్

ఎండకు తాళలేక బాటిల్‌తో చెరకు రసం తాగుతున్న పవన్



వీళ్లే మన అభ్యర్థులు : కాంగ్రెస్ రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్‌లను పరిచయం చేస్తున్న వైఎస్ షర్మిల

జగనన్న ఐదేళ్లూ పడుకున్నాడు..!

- కుంభకర్ణుడైనా ఐదు నెలలే నిద్రపోతాడు
- ఇప్పుడు లేచి జగన్ సిద్ధం అంటున్నాడు..
- దేనికి సిద్ధమో నిలదీయండి
- పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ధ్వజం

కాకినాడ సిటీ/రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: కుంభకర్ణుడైనా ఐదు నెలలు నిద్రపోతాడు కానీ జగన్ మాత్రం ఐదేళ్ల పాటు పడుకున్నాడని పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాకినాడ, రాజమహేంద్రవరంల్లో షర్మిల రోడ్‌షో నిర్వహించారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాలేదన్నారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి కూడా జగన్ చేయలేదన్నారు. ప్రతి సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ అని అదీ తీసుకురాలేదన్నారు. మద్య పాన నిషేధం చేసి 2024 ఎన్నికలు వెళతానని చెప్పి మాట తప్పాడన్నారు. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఇది చాలదని కంటెయినర్లలో డ్రగ్స్ కూడా తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత కాలం బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారన్నారు. రాజశేఖర్‌రెడ్డి వారసుడు అని చెప్పి జగన్‌కు మీరంతా ఓట్లు వేశారు.. కానీ జగన్ బీజేపీతో రహస్య ఒప్పందం పెట్టుకున్నాడన్నారు. ప్రత్యేక హోదా, అమరావతి రాజధానిని తాకట్టు పెట్టారన్నారు. జగన్ ఇప్పుడు మళ్లీ సిద్ధం అంటున్నాడు.. దేనికి సిద్ధం అన్నా రూ.8 లక్షల కోట్లు అప్పులకా, బీజేపీతో అక్రమ పొత్తుకా, ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరం తాకట్టు పెట్టడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. కాకినాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాకారమవుతుందన్నారు. రాజమండ్రి ఎంపీగా గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్, రూరల్ అభ్యర్థిగా బాలేపల్లి మురళీధర్, రంపచోడవరం సీపీఐ అభ్యర్థి రామారావును గెలిపించాలని కోరారు. కాకినాడ రోడ్‌షో అచ్చంపేట సెంటర్, సర్పవరం సెంటర్, భానుగుడి సెంటర్, మెయిన్‌రోడ్, జగన్నాథపురం వంతెన మీదుగా ఎంఎస్ఎన్ చార్టీస్ వరకు కొనసాగింది. అనంతరం ప్రత్యేక వాహనంలో దివాన్‌చెరువు నుంచి గామన్ బ్రిడ్జి మీదుగా కాతేరు, మల్లయ్యపేట, సీతంపేట మీదుగా ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానం సెంటర్‌కు చేరుకున్నారు. ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో భారీగా స్వాగతం పలికారు. రోడ్డుషో చేసుకుంటూ ఆర్యాపురం ఫైర్ స్టేషన్, పుష్కరాల రేవు, కోటగుమ్మం వద్దకు చేరుకుని అక్కడ ప్రసంగించారు. అడుగడుగునా ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



జెండాలు వేరు.. ఎజెండా ఒక్కటే..



జనహారతి : పవన్‌కు హారతిస్తున్న మహిళ



అభిమాన దండ : పవన్‌కు గజమాల



అంబేడ్కర్ మార్గదర్శి : పవన్‌కు చిత్రపటం



నువ్వేకావాలి : పవన్‌తో కరచాలనానికి పోటీ



చిన్నా అమ్మకు చెప్పు.. పవన్‌కు ఓటేయమని



జయహో పవన్ : పిఠాపురం నియోజకవర్గాన జనం జేజేలు

ఇదే మన గుర్తు..

పవన్.. పల్లెబాట

ఎండ మండుతున్నా.. పవనుడి రోడ్ షో

- 6 గంటలు 19 గ్రామాలు 41 కి.మీ
- ఊరూరా ఎదురుచూపులు
- అడుగడుగునా నీరాజనం
- జేజేలు పలికి.. జన హారతి
- పూలదండలతో ఘన స్వాగతం

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్/పిఠాపురం రూరల్, ఏప్రిల్ 29: పవన్ పల్లె బాటపట్టారు.. ఓటర్లను కలుసుకునేందుకు మండుటెండలో జనసేనాని ఆరు గంటల పాటు ఏకధాటిగా రోడ్ షో నిర్వహించారు. ఎండ లెక్కచేయకుండా భారీగా తరలివచ్చిన జనసైనికులు, టీడీపీ, బీజేపీ కేడర్ ఆయనను అను సరించారు. 19 గ్రామాల మీదుగా ఆరు గంటల పాటు 41 కిలోమీటర్ల మేర రోడ్‌షో సాగింది. అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఇళ్లపైకి ఎక్కి చేతులూపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పంట పొలాల మీదుగా వస్తున్నప్పుడు రైతులు కాన్వాయ్ వద్దకు వచ్చి పవన్‌కు అభి వాదం చేశారు. అందరికీ అభివాదం చేసుకుంటూ ప్రజలు, మహిళలు విసిరిన పూలదండలు స్వీకరిస్తూ, చిన్నారులను ఎత్తుకుని ముద్దాడుతూ, అభిమాని ఇచ్చిన మేకపిల్లను చేతితో పట్టుకుని, రగ్గు కప్పుకుని అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తూ పవన్ ముందుకు సాగారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని తన నివాసం నుంచి సోమవారం ఉదయం 10.20 గంటలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బుర్రా కృష్ణంరాజు, యువనేత గిరీష్‌వర్మలతో కలిసి పవన్ రోడ్ షో ఆరంభమైంది. వన్నెపూడి, కొడవలి సెంటర్ మీదుగా ధర్మవరం సెంటర్ నుంచి వెల్దుర్తి, పి.దొంతమూరు, బికొత్తూరు, పి.తిమ్మాపురం, గోకివాడ, జములపల్లి, నరసింగపురం, ఎల్ఎన్‌పురం-కోలంక, విరవాడ, విరవ-మంగితుర్తి, మల్లాం, జల్లూరు, ఎఫ్‌కేపాలెం-కందరాడ గ్రామాల మీదుగా కుమారపురం వరకు సాగింది. చెందుర్తి సెంటర్ వద్ద అభిమాని ఇచ్చిన మేకపిల్లను పవన్ ఎత్తుకుని వారు ఇచ్చిన రగ్గును కప్పుకున్నారు. వన్నెపూడి-కొడవలి సెంటర్ వద్ద జాతీయ రహదారి జనసంద్రమైంది. ధర్మవరం-వెల్దుర్తి రోడ్డులో కోల్డ్‌స్టోరేజీ కార్మికులు, జగనన్న కాలనీకి చెందిన ప్రజలు రోడ్ల మీదకు వచ్చి పవన్‌కు అభివాదం చేశారు. వర్మ స్వగ్రామం పి.దొంతమూరులో అపూర్వరీతిలో స్వాగతం లభించింది. ఇక్కడ బీజేపీ నాయకుడు ఒకరు ప్రచార వాహనం బానెట్ ఎక్కి డ్యాన్స్ చేయగా అతన్ని పవన్ ఆలింగనం చేసుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఒక్కటేనని, రాష్ట్రంలో 175 చోట్ల మూడు పార్టీలు పోటీలో ఉన్నట్టు భావించి పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు అక్కడ పోటీచేసే అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మ అందిస్తున్న సహకారం మరువలేనిదని, ఆయన త్యాగాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పవన్ తెలిపారు. వర్మను ఎమ్మెల్సీగా చట్టసభల్లోకి పంపే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. ఎల్ఎన్ పురంలో సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కందరాడ-ఎఫ్‌కేపాలెం సెంటర్‌లో జనసేన నేత డాక్టర్ పిల్లా శ్రీధర్, శివశంకర్ ఆధ్వర్యంలో పవన్‌కు భారీ గజమాల వేశారు.సాయంత్రం 4.20 గంటలకు రోడ్‌షో ముగించుకుని చేబ్రోలులోని నివాసానికి వెళ్లారు. అక్కడ నుంచి పవన్ గొల్లప్రోలు హెలిపాడ్‌కు సాయంత్రం 5.10 గంటలకు చేరుకుని పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు పర్యటనకు బయలుదేరి వెళ్లారు.



గెలిచిన తర్వాత ఇంటింటికీ వస్తా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని వినియోగంలోకి తెచ్చి పిఠాపురం నియోజకవర్గంలో రైతులకు పుష్కలంగా సాగునీరందిస్తామని ప్రకటించారు. ఏలేరు, సుద్దగడ్డ ఆధునీకీకరణ బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. ఎన్నికల్లో విజయం తర్వాత వర్మతో కలిసి ప్రతి గ్రామం, ప్రతి వీధి తిరుగుతానని, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని చెప్పారు. విజయం మనదే.. అడగకుంటే అమ్మయినా పెట్టదు. అందుకే నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నా.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు, కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయశ్రీనివాస్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మా గ్రామానికి రావాల్సిందే

పవన్‌కల్యాణ్ తమ గ్రామంలోకి రావాల్సిందేనని విరవ గ్రామస్తులు పట్టుబట్టారు. విరవ గ్రామ ఎంట్రన్స్ వద్ద పవన్ ప్రచార వాహనాన్ని వారు నిలిపివేశారు.తమ గ్రామం మీదుగా వెళ్లాలని డిమాండ్ చేశారు. కనీసం ప్రసంగించాలని పట్టుబట్టారు. దీంతో సుమారు 20 నిమిషాలు పాటు పవన్ ప్రచార వాహనంతో పాటు నిలిచిపోయారు. పశ్చిమగోదావరి జిల్లాలో రెండు సమావేశాల్లో పాల్గొనేందుకు పవన్ వెళ్లాల్సి ఉందని అర్థం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వర్మ కోరారు. ఈలోగా పవన్ ప్రచార వాహనం దిగి కారులో మల్లాం వెళ్లిపోయారు.కొంతసేపటి తర్వాత ప్రచార వాహనం వెళ్లింది. అనంతరం మల్లాం నుంచి రోడ్‌షో కొనసాగించారు.



గుర్తుంచుకుంటా : అభిమాని ఇచ్చిన మేకపిల్లను ఎత్తుకున్న పవన్



జేజేలు : పిఠాపురం రోడ్ షోలో పవన్‌కు జేకొడుతున్న జనం



షర్మిల కోసం వెయిటింగ్ : రాజమహేంద్రవరం కోటగుమ్మం సెంటర్‌లో రాత్రయినా షర్మిల కోసం వేచిచూస్తున్న జనం

ఉమ్మడి 'తూర్పు' బరిలో

321 మంది

లోక్‌సభ, అసెంబ్లీల తుది జాబితా

6

ఇదే నా చివరి పోటీ..!

రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి

ఇంటర్వ్యూ

ఇదే నా చివరి పోటీ.. నిజానికి ఈసారే పోటీ పడకూదనుకున్నా.. కానీ సీఎం జగన్ దుర్మార్గాలు నాలో కసిపెంచాయి. జగన్ పాలనలో ఏ వర్గానికి రక్షణ లేదు. జగన్‌ను పారదోలాలి. దీనికి నాలాంటి అనుభవం ఉన్నవాళ్లు అవసరమని భావించా. అందుకే పోటీలో ఉన్నా.. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే , రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరితో ఆంధ్రజ్యోతి ప్రతినిధి చిట్ చాట్.. - వివరాలు 7లో



జగన్ వచ్చారు.. జనం పరార్!

- అంబాజీపేట సభకు భారీగా జనసమీకరణ
- జగన్ వచ్చిన వెంటనే వెనుదిరిగిన జనం
- మధ్యాహ్న సమయంలో సభపై ఆగ్రహం

అంబాజీపేట, ఏప్రిల్ 29: జగన్ వచ్చారు.. జనం వెళ్లిపోయారు.. జగన్ వస్తున్నారని నాయకులు పెద్ద ఎత్తున జనాన్ని తీసుకువచ్చారు. అయితే జగన్ వచ్చిన కాసేపటికే జనం నిరుత్సాహంతో వెనుదిరిగారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట సెంటర్‌లో పి.గన్నవరం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం సీఎం జగన్ ప్రచార సభ నిర్వహించారు. సీఎం జగన్ ఐదేళ్లలో సాధించిన అభివృద్ధి కంటే గత టీడీపీ ప్రభుత్వంపైనే ఎక్కువ విమర్శలు చేయడం విసుగుతెప్పించింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో పి.గన్నవరం నియోజకవర్గంలో పర్యటించి ఇచ్చిన హామీలను ఒక్కటీ నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలోనైనా పి.గన్నవరం నియోజకవర్గానికి కొత్త హామీలు కురిపిస్తారమోనని ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైంది. సీఎం జగన్ ఎన్నికల ప్రచారసభ సందర్భంగా అంబాజీపేట జడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు మధ్యాహ్నం 1.05 గంటలకు చేరుకున్నారు. అంబాజీపేట జంక్షన్ ఏర్పాటు చేసిన బస్సు వద్దకు చేరుకుని ప్రజలకు అభివాదం చేశారు. అయితే ప్రజలు జగన్‌ను చూసి నిమిషాల వ్యవధిలోనే వెనుదిరిగారు. సభకు వైసీపీ నేతలు భారీగా జనసమీకరణ చేశారు. పి.గన్నవరం నియోజకవర్గంతో పాటు అమలాపురం, కొత్తపేట, అమలాపురం, రాజోలు ప్రాంతాల నుంచి జనాన్ని తరలించారు. సభకు వచ్చిన జనానికి ఆహారం అందించడంలో వైసీపీ నేతలు విఫలమయ్యారు. ఒకపక్క ఎండ.. మధ్యాహ్నం ఆకలి సమయం కావడంతో సభకు వచ్చిన జనం భోజనం కోసం అలమటించారు. వేసవితాపం అధికంగా ఉండడంతో తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను ఏర్పాటు చేసినా అవి పూర్తిస్థాయిలో అందలేదు. దీంతో ప్రజలు దాహార్తితో అల్లాడిపోయారు. సభకు వచ్చిన కొంతమంది సొమ్మసిల్లి పోడిపోయారు. సభకు వచ్చిన ఇరుసుమండ ఎంపీటీసీ బుడితి సత్యనారాయణమ్మ సొమ్మసిల్లిపడిపోయింది. దీంతో వైద్య సిబ్బంది సపర్యలు చేశారు. జగన్ సభకు వచ్చే మోటార్‌సైక్లిస్టులకు రూ.150 విలువైన పెట్రోల్ టోకెన్లు అందించారు. ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా మహిళలను సభకు రావాలని పార్టీ నేతలు ఆదేశించారు. ఉపాధి కూలీలను ఆటోల ద్వారా జగన్ సభకు తరలించారు. ఆటోలు, మోటార్‌సైకిళ్లను కిలోమీటర్ల దూరంలో పోలీసులు నిలిపివేయడంతో మహిళలు కాలినడకన సభా స్థలానికి చేరుకున్నారు. సభ సందర్భంగా పోలీసులు కఠినంగా ఆంక్షలు విధించారు. అంబాజీపేట హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు సమీపంలోని కొర్లపాటివారిపాలెం వెళ్లేందుకు మోటార్ సైక్లిస్టులకు అనుమతి ఇవ్వకపోవడంతో స్థానిక యువకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. సభలో మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎమ్మెల్యేలు పాముల రాజేశ్వరీదేవి, గొల్లపల్లి సూర్యారావు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్, దొమ్మేటి సత్యమోహన్, నాయకులు స్టాలిన్‌బాబు, చెల్లుబోయిన శ్రీను, పేరి శ్రీను పాల్గొన్నారు.



ఇక ఉండలేం : జగన్ సభ నుంచి వెళ్లిపోతున్న జనం



అయ్యోపాపం : జగన్ సభ వద్ద దాహార్తి తీర్చకపోవడంతో పాన్‌షాప్ ఎదుట క్యూకట్టిన మహిళలు



ఎండకు అల్లాడిన జనం : వ్యాన్‌లో తెచ్చి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.1

పాఠకుని పూర్తి పేరు : ....

దోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. తుని				
2. జగ్గంపేట				
3. ప్రత్తిపాడు				
4. పెద్దాపురం				
5. పిఠాపురం				
6. కాకినాడ సిటీ				
7. కాకినాడ రూరల్				
8. అనపర్తి				
9. రాజానగరం				
10. రాజమండ్రి రూరల్				
11. రాజమండ్రి సిటీ				
12. రంపచోడవరం				
13. రామచంద్రపురం				
14. మండపేట				
15. కొత్తపేట				
16. పి. గన్నవరం				
17. రాజోలు				
18. అమలాపురం				
19. ముమ్మిడివరం				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : దోరు నెం. 114-2-485/2, దివాన్‌చెరువు టు వెలుగుబంద రోడ్, పాలచర్ల గ్రామ పంచాయితీ, రాజానగరం మండలం, రాజమండ్రి - 533102.

అభ్యర్థులు వీరే..

రామచంద్రపురం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కోట శ్రీనివాసరావు	కాంగ్రెస్	హస్తం
2. పిల్లి సూర్యప్రకాష్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3. మాతా రాణి సుబ్రహ్మణ్యం	బీఎస్పీ	ఏనుగు
4. వాసంశెట్టి సుభాష్	టీడీపీ	సైకిల్
5. జుత్తుక వెంకట్రావు	పిరమిడ్ పార్టీ	టెలివిజన్
6. బర్ల శ్రీనివాసయాదవ్	భారత చైతన్య	గన్నా కిసాన్
7. కాటే సుబ్రహ్మణ్యం	స్వతంత్ర	పనసకాయ
8. కొయ్య బంగారుబాబు	స్వతంత్ర	బకెట్
9. చెక్క సుజాత	స్వతంత్ర	బ్యాట్
10. మడికి చంద్రశేఖర్	స్వతంత్ర	బీరువా
11. జైశ్రీసూర్యేంద్రనాథ్ బాబూజీ శ్రీగుత్తుల	స్వతంత్ర	గ్లాస్ టంబ్లర్
12. యర్రంశెట్టి వీరవెంకట సత్యనారాయణ రామరాజు	స్వతంత్ర	వజ్రం
13. లంక ప్రవీణ్‌కుమార్	స్వతంత్ర	గౌను

అమలాపురం (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. అయితాబత్తుల ఆనందరావు	టీడీపీ	సైకిల్
2. అయితాబత్తుల సుభాషిణి	కాంగ్రెస్	హస్తం
3. పొలమూరి మోహన్‌బాబు	బీఎస్పీ	ఏనుగు
4. పినిపే విశ్వరూప్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
5. అయితాబత్తుల అభిమన్యుడు	జాతీయజనసేన	పెన్‌స్టాండ్
6. అయితాబత్తుల ఆనందబాబు	నవరంగ్ కాంగ్రెస్	బకెట్
7. బొజ్జా ఐశ్వర్య	లిబరేషన్ కాంగ్రెస్	బావి
8. జంగా రాజేంద్రకుమార్	లోక్‌తాంత్రిక్	గ్లాస్ టంబ్లర్
9. దేవరపల్లి రాజీవ్	జైభారత్ నేషనల్	టార్చ్‌లైట్
10. సీహెచ్‌వీ సత్యనారాయణ	స్వతంత్ర	కత్తెర
11. పరమట శ్యామ్‌కుమార్	స్వతంత్ర	విజిల్
12. బీర రామారావు	స్వతంత్ర	అల్మారా
13. వరసాల సత్యనారాయణ	స్వతంత్ర	ఎయిర్ కండిషనర్

ముమ్మిడివరం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. దాట్ల సుబ్బరాజు	టీడీపీ	సైకిల్
2. పాలెపు ధర్మారావు	కాంగ్రెస్	హస్తం
3. పొన్నాడ వెంకటసతీష్‌కుమార్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4. వాకపల్లి భీమారావు	బీఎస్పీ	ఏనుగు
5. దడాల రామకృష్ణ	ఆర్పీఐ	యాపిల్
6. పెమ్మాడి స్వామి	ఫార్వర్డ్‌బ్లాక్	సింహం
7. వనచర్ల బాబ్జి	జైభారత్	టార్చ్‌లైట్
8. మల్లాడి కృష్ణారావు	తెలుగు నవగర్జన	వజ్రం
9. ఆర్.మహాలక్ష్మి	పిరమిడ్	టెలివిజన్
10. అంగాడి రేవతి	స్వతంత్ర	గ్లాస్ టంబ్లర్
11. టేకుమూడి వెంకట్రావు	స్వతంత్ర	పాత్ర
12. దొంగ సత్యరామ్	స్వతంత్ర	తెరచాపతో పడవ
13. చీకురుమెల్లి రవికుమార్	స్వతంత్ర	విజిల్
14. రాయుడు శ్రీరామచంద్రమూర్తి	స్వతంత్ర	గన్నాకిసాన్
15. సత్తిరాజు స్వామి	స్వతంత్ర	కరెంటు స్తంభం

కొవ్వూరు (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
ముప్పిడి వేంకటేశ్వరావు	తెలుగుదేశం	సైకిల్
అరిగెల అరుణకుమార్	కాంగ్రెస్	హస్తం
తలారి వెంకట్రావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
బొంతా శ్యామ్ రవిప్రకాష్	లిబరేషన్‌కాంగ్రెస్	బావి
ముప్పిడి శేఖరబాబునవరంగ	కాంగ్రెస్	బకెట్
కొయ్య శేఖరబాబు	రాష్ట్రీ ప్రజాకాంగ్రెస్	గాజుగ్లాస్
ఓబా శ్రీకాంత్	స్వతంత్ర	కరెంట్ స్తంభం
ఆరుగోలను కమల	స్వతంత్ర	ప్రెజర్ కుక్కర్

అమలాపురం పార్లమెంట్(ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. జంగా గౌతమ్	కాంగ్రెస్	హస్తం
2. యాళ్ల దొరబాబు	బీఎస్పీ	ఏనుగు
3. రాపాక వరప్రసాదరావు	వైసీపీ	సీలింగ్‌ఫ్యాన్
4. గంటి హరీష్‌మాధుర్	టీడీపీ	సైకిల్
5. కాట్రు నాగబాబు	తెలుగు నవగర్జన	వజ్రం
6. కాప కల్యాణ్	ఆర్పీఐ (ఎ)	పనసకాయ
7. గిడ్డి జ్ఞానప్రకాశరావు	ఆర్పీఐ	యాపిల్
8. పాతూరు రమేష్	పీపుల్స్‌పార్టీ	ఎయిర్ కండిషనర్
9. మాత కృష్ణ	పిరమిడ్ పార్టీ	టెలివిజన్
10. యడ్ల రాజేష్	లిబరేషన్ కాంగ్రెస్	బావి
11. యాలంగి రమేష్	జైభీమ్‌రావుభారత్	కోటు
12. జిల్లెళ్ల రమేష్	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
13. గుదే వెంకటేశ్వర్లు	స్వతంత్ర	కొబ్బరితోట
14. మాకే దేవీప్రసాద్	స్వతంత్ర	విజిల్
15. వడ్డి లలిత్‌కుమార్	స్వతంత్ర	బకెట్

కొత్తపేట నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. రౌతు ఈశ్వరరావు	కాంగ్రెస్	హస్తం
2. కాంఢ్రు వెంకటేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
3. చిర్ల జగ్గిరెడ్డి	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4. బండారు సత్యానందరావు	టీడీపీ	సైకిల్
5. అరుణకిరణ్ సత్యాల	జైభారత్	బ్యాటరీ టార్చి
6. దడాల చంద్రరావు	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	బావి
7. బండారు శ్రీనివాసరావు	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	బకెట్
8. బొచ్చా శ్రీనివాసరావు	స్వతంత్ర	గాజు గ్లాసు
9. మెర్ల శాస్త్రులు	స్వతంత్ర	ఆపిల్
10. రాయుడు రాజు	స్వతంత్ర	వజ్రం
11. సలాది వీవీవీ సత్యనారాయణమూర్తి	స్వతంత్ర	లోలకం
12. ఎసుధాకర్	స్వతంత్ర	పెన్ డ్రైవ్
13. సుంకర లక్ష్మీ మణికుమారి	స్వతంత్ర	పాత్ర

మండపేట నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కోన సూర్యభాస్కరరరావు	స్వతంత్ర	కరెంటు స్తంభం
2. మార్ని సత్యనారాయణ	స్వతంత్ర	గాజు గ్లాసు
3. నందికోళ్ల రాజు	నవతరం పార్టీ	బకెట్
4. మందపల్లి రవి	స్వతంత్ర	విజిల్
5. వేగుళ్ల జోగేశ్వరరావు	టీడీపీ	సైకిల్
6. సాదే డేవిడ్‌రాజు	ఆర్‌పీఐ	ఓడ
7. కామన ప్రభాకరరావు	కాంగ్రెస్	హస్తం
8. తోట త్రిమూర్తులు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
9. రాయుడు శ్రీనివాసు	స్వతంత్ర	ఉంగరం
10. నల్లా చిన్నారావు	లిబరేషన్ కాంగ్రెస్	బావి
11. గుర్రపు కొత్తియ్య	బీఎస్పీ	ఏనుగు
12. కోనా వీర వెంకట సత్యనారాయణ	స్వతంత్ర	బెండకాయ
13. కోనా శ్రీకృష్ణ	స్వతంత	ఏడు రేకలతో కలం పాళీ

గోపాలపురం (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
మద్దిపాటి వెంకట్రాజు	తెలుగుదేశం	సైకిల్
తానేటి వనిత	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
సోడదాసి మార్టిన్ లూథర్	కాంగ్రెస్	హస్తం
సిర్రా భారతరావు	బీఎస్పీ	ఏనుగు
పెనుమాక వెంకటరత్నం	జాతీయజనసేన	పెన్‌స్టాండ
బాతుల వేణు	ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
ములగాల శ్రీనివాసరావు,	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చి
దొడ్డిగర్ల నాగార్జున	స్వతంత్ర	టీవీ రిమోట్
ముక్కువల్లి వెంకటరమణ	స్వతంత్ర	రంపం
రాపాక హరీష్‌కుమార్	స్వతంత్ర	గౌను

రాజోలు (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. గొల్లపల్లి సూర్యారావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2. దేవ వరప్రసాద్	జనసేన	గాజు గ్లాసు
3. పులపకూర లిలినిఆశారాణి	బీఎస్పీ	ఏనుగు
4. సరెళ్ల ప్రసన్నకుమార్	కాంగ్రెస్	హస్తం
5. యార్లగడ్డ కృష్ణ	పిరమిడ్	టెలివిజన్
6. మానుకొండ వెంకటప్రసాద్	జాతీయజనసేన	పెన్ స్టాండ్
7. కొండేటి ప్రభాకర్‌రెడ్డి	స్వతంత్ర	బ్యాట్
8. పోతుమూడి అలివేలు మంగతాయారు	స్వతంత్ర	సీసీ టీవీ కెమెరా
9. బొడ్డపల్లి నాగేశ్వరరావు	స్వతంత్ర	కొబ్బరితోట
10. మత్తి జయప్రకాష్	స్వతంత్ర	బకెట్

పి.గన్నవరం (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కొల్లాబత్తుల సత్యనారాయణ(సత్యం)	బీఎస్పీ	ఏనుగు
2. కొండేటి చిట్టిబాబు	కాంగ్రెస్	హస్తం
3. విప్పర్తి వేణుగోపాలరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4. ఖండవల్లి సురేంద్ర	పిరమిడ్	పిల్లనగ్రోవి
5. గిడ్డి సత్యనారాయణ	జనసేన	గాజు గ్లాసు
6. దుక్కిపాటి విజయచంద్ర	జైభీమ్‌రావు భారత్	కోటు
7. నక్కా శేఖర్	లిబరేషన్ కాంగ్రెస్	బావి
8. కోట బాలకృష్ణ	జై భారత్ నేషనల్	బ్యాటరీ లైట్
9. గిడ్డి సత్యనారాయణ	నవరంగ్ కాంగ్రెస్	బకెట్
10. గిడ్డి సత్యనారాయణ	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
11. కొల్లాబత్తుల ఆనందరావు	స్వతంత్ర	కుండ
12. గన్నవరపు చంద్ర ఆనంద్	స్వతంత్ర	కత్తెర
13. నాగాబత్తుల హేమంత్‌కుమార్	స్వతంత్ర	విద్యుత్ స్తంభం
14. మాకే దేవీప్రసాద్	స్వతంత్ర	ఈల

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.గోరంట్ల బుచ్చయ్యచౌదరి	తెలుగుదేశం	సైకిల్
2.చెల్లుబోయిన వేణు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బాలేపల్లి మురళీధర్	కాంగ్రెస్	హస్తం
4.కొండపల్లి సూరిబాబు	బీఎస్పీ	ఏనుగు
5.దుగ్గిరాల శ్రీదేవి	బీసీవై	గన్నాకిసాన్
6.మన్నవ రఘురామ్	భారత్ నేషనల్	బ్యాటరీ టార్చి
7.చింతలపాటి పవన్‌కుమార్	స్వతంత్ర అభ్యర్థి	వజ్రం

కాకినాడ రూరల్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.పంతం వెంకటేశ్వరరావు(నానాజీ)	జనసేన	గాజుగ్లాసు
2.కురసాల కన్నబాబు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.దడాల బాబ్జి	జైభీమ్‌రావ్ భారత్ పార్టీ	-
4.కర్రి గోపాలకృష్ణ	ఇండిపెండెంట్	-
5.కొరమాటి మహర్షి	తెలుగు నవ గర్జన పార్టీ	-
6.అన్యం విశ్వేశరరావు	ఇండిపెండెంట్	-
7.మడిపల్లి రాజు	ఇండిపెండెంట్	-
8.మేలం వీరాస్వామి	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	-
9.పలివెల స్వరూప్	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	-
10.అన్నవరం పితాని	ఇండిపెండెంట్	-
11.పట్నాల వెంకటేశ్వరరావు	జాతీయ జనసేన పార్టీ	-
12.పిల్లి సత్యలక్ష్మి	ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌పార్టీ	-
13.సాధనాల రాజు	బీఎస్పీ	ఏనుగు
14.సూర్యనారాయణమూర్తి చాగంటి	ఇండిపెండెంట్	-
15.వీరభద్రరావు వెలుగుబంట్ల	ఇండిపెండెంట్	-

పెద్దాపురం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.నిమ్మకాయల చినరాజప్ప	టీడీపీ	సైకిల్
2.దవులూరి దొరబాబు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.తుమ్మల దొరబాబు	కాంగ్రెస్	హస్తం
4.పెయ్యల అరుణ్‌కుమార్	బీఎస్పీ	ఏనుగు
5.బుంగా సత్యనారాయణ	జైభీమ్‌రామ్‌భారత్‌పార్టీ	కోటు
6.కేశవరపు రామ్మోహనరావు	ఇండియాప్రజాబంధుపార్టీ	బాకా
7.మోటుపల్లి శివకుమార్	స్వతంత్ర అభ్యర్థి	ఓడ
8.దువ్వాడ కన్నయ్య	స్వతంత్ర అభ్యర్థి	గాజు గ్లాసు
9.గంగవరపు లావణ్య	స్వతంత్ర అభ్యర్థి	విజిల్
10.రాయుడు మోజెస్‌బాబు	స్వతంత్ర అభ్యర్థి	కరెంటుస్తంభం

పిఠాపురం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కొణిదెల పవన్‌కళ్యాణ్	జనసేన	గాజుగ్లాసు
2.వంగా గీతా విశ్వనాథ్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బుల్లిరాజు ప్రత్తిపాటి	బీఎస్పీ	ఏనుగు
4.మాదేపల్లి సత్యానందరావు	కాంగ్రెస్	హస్తం
5.జగ్గారపు మల్లికార్జున	జైభీమ్‌రావుభారత్‌పార్టీ	-
6.తమన్నాసింహాద్రి	భారత చైతన్యయువజనపార్టీ	గస్నీబ్యాగ్
7.పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు	తెలుగుజనతాపార్టీ	-
8.మద్దూరు వీరబాబు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	-
9.ఈటి జగదీష్	ఇండిపెండెంట్	-
10.ఏడిద భాస్కరరావు	ఇండిపెండెంట్	-
11.గౌరీ మని బొలిశెట్టి	ఇండిపెండెంట్	-
12.నాగం సూరిబాబు	ఇండిపెండెంట్	-
13.సాయి సూర్య నిఖిల్ వేగిశెట్టి	ఇండిపెండెంట్	-

కాకినాడ సిటీ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు)	టీడీపీ	సైకిల్
2.ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.చక్కా నూకరాజు	కాంగ్రెస్	హస్తం
4.కంభం రాజుబాబు	బీఎస్పీ	ఏనుగు
5.కాట్రు నాగబాబు	తెలుగు నవగర్జన పార్టీ	-
6.చక్రవర్తి గింజాల	జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ	-
7.మునగాల సాయిగోపి	తెలుగు జనతాపార్టీ	గాజుగ్లాసు
8.లీలా సూర్యకిరణ్ యనమండ్ర	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	-
9.ఎం.వెంకటేశ్వరరావు(బండబాబు)	నవరంగ్ కాంగ్రెస్	-
10.వి.వెంకటేశ్వరరావు(కొండబాబు)	జాతీయ జనసేన	-
11.కసింకోట చంద్రశేఖర్	స్వతంత్ర్య అభ్యర్థి	-
12.ఎం.ప్రభాకరరావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
13.బి.భైరవస్వామి	స్వతంత్ర్య అభ్యర్థి	-
14.టి.శ్రీనివాసరావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
15.సతీష్‌కుమార్	స్వతంత్ర్య అభ్యర్థి	-

రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.దగ్గుబాటి పురందేశ్వరి	బీజేపీ	కమలం
2.డాక్టర్ గూడూరి శ్రీనివాస్	వైసీపీ	సీలింగ్‌ఫ్యాన్
3.గిడుగు రుద్రరాజు	కాంగ్రెస్	హస్తం
4.పరమట గణేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
5.బత్తుల బలరామకృష్ణ	నవరంగ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
6.మేడా శ్రీనివాసరావు	రాష్ట్రీ ప్రజాకాంగ్రెస్ పార్టీ	గాజుగ్లాసు
7.శింగులూరి మోహనరావు	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
8.జల్లి బాలనవీన	స్వతంత్ర	టెలిఫోన్
9.బొమ్మనబోయిన వీఎస్‌ఆర్‌మూర్తి	స్వతంత్ర	బ్యాట్స్‌మెన్
10.కురువెళ్ల భానుచందర్	స్వతంత్ర	క్యాలీఫ్లవర్
11.డాక్టర్ మెడిసి రత్నారావు	స్వతంత్ర	గరాట
12.సోళోపంతుల రాఘవేంద్రరావు	స్వతంత్ర	సీసీ కెమెరా

కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కాండ్రేగుల నరసింహం	బీఎస్పీ	ఏనుగు
2.చలమలశెట్టి సునీల్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.ఎంఎం పల్లంరాజు	కాంగ్రెస్	హస్తం
4.డాక్టర్ అనూషయాదవ్	బీసీవై	గన్నా కిసాన్
5.ఉదయ్	నవరంగ్‌కాంగ్రెస్	బక్కెట్
6.ఏడిద వరప్రసాద్ కుమార్	ఆర్‌పీఐ	ఓడ
7.ఏనుగుపల్లి కృష్ణ	జైభీమ్‌రావ్‌భారతపార్టీ	కోటు
8.తంగెళ్ల శ్రీనివాసు	జాతీయజనసేనపార్టీ	పెన్‌స్టాండ్
9.తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్(టీటైం ఉదయ్)	జనసేనపార్టీ	గ్లాస్ టంబ్లర్
10.బుగత బంగార్రావు	భారతకమ్యూనిస్ట్‌పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్(లిబరేషన్)	మూడునక్షత్రాలు
11.నీలకంఠం దోనం	స్వతంత్ర	ఉంగరం
12.పసుపులేటిఎస్‌వీఎస్‌భూషణం	స్వతంత్ర	అగ్గిపెట్టె
13.బొడ్డేటి అప్పారావు	స్వతంత్ర	వజ్రం
14.భవాని శంకర్ ప్రసాద్ మెర్ల	స్వతంత్ర	ప్రెజర్ కుక్కర్
15.సుధా వీరగణేశ్	స్వతంత్ర	సీసీటీవీ కెమెరా

రాజానగరం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.బత్తుల బలరామకృష్ణ	జనసేన	గాజుగ్లాస్
2.జక్కంపూడి రాజా	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.ముండ్రు వెంకట శ్రీనివాస్	కాంగ్రెస్	హస్తం
4.ఎల్లమిల్లి రవికుమార్	బీఎస్పీ	ఏనుగు
5.కొత్తపల్లి భాస్కరరామం	రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్	గ్యాస్ సిలెండర్
6.బతుల బలరామకృష్ణ	జాతీయ జనసేన పార్టీ	పెన్‌స్టాండ్
7.బత్తుల బలరామకృష్ణ	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
8.మద్దా వెంకట్రావు	ఇండియన్ ప్రజాబంధ్‌పార్టీ	బాకా
9.పి.సత్యనారాయణ	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
10.బర్రె ఆనందకుమార్	స్వతంత్ర అభ్యర్థి	బీరువా
11.కుసుమే గాంధీ	స్వతంత్ర అభ్యర్థి	స్టూల్
12.బత్తుల వెంకటలక్ష్మి	స్వతంత్ర అభ్యర్థి	రూమ్ కూలర్

రాజమండ్రి సిటీ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.ఆదిరెడ్డి శ్రీనివాస్	టీడీపీ	సైకిల్
2.మార్గాని భరత్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బోడా వెంకట్	కాంగ్రెస్	హస్తం
4.పరమట సురేఖ	బీఎస్పీ	ఏనుగు
5.బహదూర్‌షా కృష్ణచైతన్య	జైభారత్‌నేషనల్	బ్యాటరీ టార్చ్
6.మేడా శ్రీనివాస్	రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్	గాజుగ్లాసు
7.యనమదల మోహనబాబు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	టెలివిజన్
8.వేమన గణేష్	జనవాహిని	ఉంగరం
9.వంగూరి విజయసత్య	లిబరేషన్ కాంగ్రెస్	బావి
10.భేతాల వెంకటేశ్వరావు	స్వతంత్ర అభ్యర్థి	విజిల్

అనపర్తి నియోజకవర్గం

1.నల్లమిల్లి రామకృష్ణారెడ్డి	బీజేపీ	కమలం
2.డాక్టర్ సత్తిసూర్యనారాయణరెడ్డి	వైసీపీ	సీలింగ్‌ఫ్యాన్
3.ఎల్లా శ్రీనివాసరావు	కాంగ్రెస్	హస్తం
4.కొల్లం శ్రీను	బీఎస్పీ	ఏనుగు
5.కొవ్వూరి శివానందరెడ్డి	అఖిలభారతీయజనసంఘ్	సితార
6.లింగం గంగాధర్	జైభీమ్‌రావు భారత్ పార్టీ	కోటు
7.షేక్ సర్దార్ హుస్సేన్	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	బావి
8.చెల్లే శ్రీను	స్వతంత్ర అభ్యర్థి	కుండ
9.పులగం సూర్రెడ్డి	స్వతంత్ర అభ్యర్థి	గ్యాస్ సిలెండర్

జగ్గంపేట నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రూ)	టీడీపీ	సైకిల్
2.తోట వెంకటాచలం	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.మరోతి శివగణేష్	కాంగ్రెస్	హస్తం
4.జుత్తుక నాగేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
5.సాదే నరేంద్రబాబు	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	-
6.కొత్తపల్లి సూరిబాబు	ఆర్‌పీఐ	-
7.చిట్టూరి నాగలక్ష్మి	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	-
8.వల్లూరి సత్యానందం	జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ	-
9.పాటంశెట్టి సూర్యచంద్ర	స్వతంత్ర్య అభ్యర్థి	గాజుగ్లాసు
10.బాలిరెడ్డి సాల్మన్‌రాజు	స్వతంత్ర్య అభ్యర్థి	-
11.డాక్టర్ సంకుమల్ల అప్పారావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
12.బొడ్డేటి అప్పారావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
13.దొమ్మేటి కుసలన్న	స్వతంత్ర్య అభ్యర్థి	-
14.కాల్దారి రాణి	స్వతంత్ర్య అభ్యర్థి	-

తుని నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.యనమల దివ్య	టీడీపీ	సైకిల్
2.దాడిశెట్టి రాజా	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.గేలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	హస్తం
4.కర్రి నూకరాజు	బీఎస్పీ	ఏనుగు
5.యాదాల రామకృష్ణ	రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా	-
6.శివ వాడబోయిన	భారతీయ కమ్యునిస్టు పార్టీ	-
7.సతీష్ దుత్తరి	దళిత బహుజన పార్టీ	-
8.ఆదివెంటకట సత్యనారాయణ	స్వతంత్ర్య అభ్యర్థి	-
9.వేగి కోనరామకృష్ణ	స్వతంత్ర్య అభ్యర్థి	-
10.తమరాన అప్పారావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
11.బోడపాటి శ్రీనివాసరావు	స్వతంత్ర్య అభ్యర్థి	-

నిడదవోలు నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్	జనసేన	గాజుగ్లాస్
గెడ్డం శ్రీనివాసరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
పెద్దిరెడ్డి సుబ్బారావు	కాంగ్రెస్	హస్తం
గుమ్మాపు చిత్రసేను	బిఎస్‌పి	ఏనుగు
కస్తూరి సత్యప్రసాద్	ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్	సింహం
ముక్కామల అన్నవరప్రసాద్	భారతీయపిరమిడ్‌పార్టీ	టెలివిజన్
పూలమాల వీరభద్రం	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చి
కంచర్ల దుర్గేష్	నవరంగ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
కొట్యాడ దుర్గా ప్రసాద్	జాతీయ జనసేనపార్టీ	పెన్‌స్టాండ్
అరిగెల సత్యవరప్రసాద్	స్వతంత్ర	పండ్లబుట్ట
గిద్దా శ్రీనివాసనాయుడు,	స్వతంత్ర	కరెంట్ స్థంభం
గిద్దా వెంకటేశ్వరనాయుడు	స్వతంత్ర	హాకీ అండ్ బాల్

అభ్యర్థి మార్ని సత్యనారాయణలకు గాజుగ్లాసు గుర్తు కేటాయించారు.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ(సెక్యులర్) తరపున పోటీలో నిలిచిన కొయ్యా శేఖర్ బాబుకు, రాజమండ్రి లోక్‌సభకు రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మేడా శ్రీనివాస్‌కు, ఇదే పార్టీ తరఫున రాజమండ్రి సిటీనుంచి కూడా ఆయనే పోటీలో ఉండగా రెండోచోట్ల గాజుగ్లాస్ గుర్తును అధికారులు కేటాయించారు.

ఉమ్మడి 'తూర్పు' బరిలో 321 మంది

తూర్పుగోదావరి జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు కలిపి 95 మంది..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు కలిపి 106 మంది

కాకినాడ జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు కలిపి 108 మంది

రంపచోడవరం అసెంబ్లీకి 12మంది అభ్యర్థులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

నామినేషన్ల ఉపసంహరణ గడవు ముగియడంతో సార్వత్రిక ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులను రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. రాజమహేంద్రవరం లోక్‌సభ స్థానానికి 12 మంది, ఏడు అసెంబ్లీ స్థానాల్లో 83 మంది పోటీలో ఉన్నట్టు తూర్పు గోదావరి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత సోమవారం ప్రకటించారు. జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీ స్థానాలకు మొత్తం 133 నామినేషన్లు దాఖలు కాగా పరిశీలన సమయంలో 44 తిరస్కరించి 89 ఆమోదించిన సంగతి తెలిసిందే. రాజమహేంద్రవరం లోక్‌సభ స్థానానికి 12 మంది నామినేషన్లు వేయగా ఎవరూ ఉపసంహరించుకోలేదు. రాజానగరం అసెంబ్లీ స్థానానికి 14 మంది అభ్యర్థులకుగాను ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. రాజమహేంద్రవరం రూరల్‌లో ఏడుగురు పోటీలో నిలిచారు. నిడదవోలులో 13మందికిగాను ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషను ఉపసంహరించుకున్నారు. కొవ్వూరులో 12 మందికి బీఎస్పీ అభ్యర్థి నామినేషన్ విత్‌డ్రా చేసుకున్నాడు. గోపాలపురం అసెంబ్లీకి 11 మంది నామినేషన్లకు గాను ఒక స్వతంత్ర అభ్యర్థి ఉపసంహరించుకున్నాడు. అనపర్తి బరిలో 9 మంది నిలిచారు. రాజమహేంద్రవరం సిటీలో 11మంది అభ్యర్థులకుగాను ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో పది మంది బరిలో నిలిచారు. కాగా రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో బరిలో 12మంది అభ్యర్థులు పోటీకి నిలిచారు.

కోనసీమ జిల్లాలో...

అమలాపురం లోక్‌సభ స్థానానికి 15 మంది

ఏడు అసెంబ్లీ స్థానాలకు 91 మంది అభ్యర్థులు

అమలాపురం టౌన్, ఏప్రిల్ 29: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలను కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ప్రకటించారు. అమలాపురం లోక్‌సభ స్థానంతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 151 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 120 మంది అభ్యర్థులు మిగిలారు. 14 మంది నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో పోటీలో 106 మంది మిగిలారు. అమలాపురం లోక్‌సభ స్థానానికి ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 15 మంది బరిలో నిలిచారు. రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోగా 13 మంది, ముమ్మిడివరంలో ఇద్దరు ఉపసంహరించుకోగా 15 మంది, అమలాపురంలో ఐదుగురు ఉపసంహరించుకోగా 13 మంది, రాజోలులో ఒకరు ఉపసంహరించుకోగా 10 మంది, పి.గన్నవరంలో ఒకరు ఉపసంహరించుకోగా 14 మంది, కొత్తపేటలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 13 మంది మిగిలారు. మండపేటలో ఏ ఒక్కరూ నామినేషను ఉపసంహరించుకోకపోవడంతో 13 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు.

కాకినాడ జిల్లాలో..

కాకినాడ లోక్‌సభ స్థానానికి 15మంది

ఏడు అసెంబ్లీ స్థానాలకు 93మంది

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 29: కాకినాడ జిల్లాలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం 108మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సోమవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో 19మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో 156 నామినేషన్లను దాఖలు చేయగా దీనిలో 29 నామినేషన్లను తిరస్కరించారు. తర్వాత జరిగిన ఎన్నికల క్రతువులో 19 నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 108మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ ప్రకటించారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 18 నామినేషన్లు అర్హత సాధించగా ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 15మంది పార్లమెంట్‌స్థానంలో ఎన్నికల బరిలో నిలిచారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 93మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. దీనిలో తుని అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 11మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో 15మంది బరిలో నిలిచారు. ఇక్కడ ఒక్కరూ కూడా నామినేషన్ ఉపసంహరించుకోలేదు. పిఠాపురం నియోజకవర్గంలో 22 నామినేషన్లు ఉండగా 9మంది ఉపసంహరించుకోగా 13మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆర్వో ప్రకటించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 18 నామినేషన్లు ఉండగా ముగ్గురు ఉపసంహరించుకున్నారు. దీంతో ఇక్కడ 15మంది ఎన్నికల బరిలో ఉన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో 10మంది బరిలో నిలబడ్డారు. ఇక్కడ ఒక్కరూ కూడా నామినేషన్ ఉపసంహరించుకోలేదు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో 17 నామినేషన్లు ఉండగా ఇద్దరు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 15 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆర్వో ప్రకటించారు. జగ్గంపేట నియోజకవర్గంలో 15 నామినేషన్లకు ఒక్కరు ఉపసంహరించుకున్నారు. దీంతో ఇక్కడ 14 మంది ఎన్నికల బరిలో నిలబడ్డారు.

అభ్యర్థుల్లో 'గుర్తు' భయం

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

అభ్యర్థుల్లో 'గుర్తు' భయం వెంటాడుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జనసేన పోటీలో లేనిచోట్ల ఫ్రీ సింబల్‌గా గాజుగ్లాసును కేటాయించారు. దీంతో కూటమి అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో దళిత బహుజన పార్టీ అభ్యర్థి మేకల కొండలబాబు, పెద్దాపురంలో స్వతంత్ర్య అభ్యర్థి దువ్వాడ కన్నయ్య, కాకినాడ సిటీలో తెలుగు జనతా పార్టీ అభ్యర్థి మునగాల సాయిగోపీ, జగ్గంపేటలో జనసేన రెబల్ ఇండిపెండెంట్ అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్రలకు గాజుగ్లాసు గుర్తులు ఎన్నికల అధికారులు కేటాయించారు. కాగా మొన్నటివరకు జగ్గంపేట జనసేన ఇన్‌చార్జిగా గాజుగ్లాస్ గుర్తుపై ప్రచారం నిర్వహించి టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాఠంశెట్టి సూర్యచంద్ర బరిలోకి దిగారు. నియోజకవర్గంలో పోటీపడుతున్న ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు గాజుగ్లాసు గుర్తు అడగ్గా రిటర్నింగ్ అధికారి డ్రా తీయడంతో గాజుగ్లాస్ గుర్తు సూర్యచంద్రకు వచ్చింది.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి జైశ్రీ సూర్యేంద్రనాథ్‌బాబుజీకి గ్లాస్ టంబ్లర్ గుర్తు కేటాయించారు. అమలాపురంలో లోక్‌తాంత్రిక్ జనతాదళ్ పార్టీ తరఫున జంగా రాజేంద్రకుమార్‌కు, ముమ్మిడివరంలో స్వతంత్ర అభ్యర్థి అంగాడి రేవతి, కొత్తపేటలో స్వతంత్ర అభ్యర్థి బొచ్చా శ్రీనివాసరావు, మండపేటలో స్వతంత్ర

ఇంటర్వ్యూ

నాకు చివరి ఎన్నికలు ఇవే



రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్

నర్సరీలను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తా

24 గంటలూ అందుబాటులో గ్రీవెన్స్ సెల్

ఆంధ్రజ్యోతితో టీడీపీ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి

ప్రశ్న: రూరల్ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు?

జవాబు: రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కూడా ఈ నియోజకవర్గంలో భాగంగా ఉంది. నగరం, గ్రామాల మిళితంగా ఉంది. ఇక్కడ ప్రధానంగా మంచినీరు, డ్రైనేజీ, ఇళ్లు, నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది. 2019 వరకూ ఇక్కడ రోడ్లు నిర్మించాను. తర్వాత వైసీపీ అధికారంలోకి రావడంతో నన్ను కనీసం ఎమ్మెల్యేగా కూడా భావించలేదు. కనీస గౌరవం ఇవ్వలేదు. అధికారులు కూడా వైసీపీతో కుమ్మక్కయి, అభివృద్ధి లేకుండా చేశారు. ఈ సారి ఈ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను.

ప్రశ్న: జనసేన, బీజేపీ సహకారం ఎలా ఉంది?

జ: అన్ని సామాజిక వర్గాల నుంచి మంచి స్పందన ఉంది. అందుకే కూటమికి బ్రహ్మరథం పడుతున్నారు. కూటమి మిత్రులు జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. నా గెలుపు వారి గెలుపుగా భావిస్తున్నారు. బీజేపీ నేతల సహకారం కూడా ఉంది.

ప్రశ్న: రూరల్‌లో ప్రధాన సమస్యలేమి గుర్తించారు?

జ: గోదావరి నీళ్ల అందరికీ అందడంలేదు. జలజీవన్ మిషన్ ద్వారా అందరికీ శుద్ధి చేసిన నీటిని అందజేస్తాం. కడియం మండలంతో పాటు, రూరల్‌లో కూడా డ్రైనేజీ సమస్య ఉంది. ఇక వర్షాకాలంలో వాన నీరు ప్రవహించే మార్గాలు లేవు. నర్సరీలన్నీ మునిగిపోతున్నాయి. పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థ అవసరం. గోదావరి కాలుష్య నివారణ పథకం కింద ఇక్కడ డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తాను. చంద్రబాబు టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, వాటిని వైసీపీ ఇవ్వకుండా, వాటి పట్టాలను తాకట్టుపెట్టి, అప్పు తెచ్చుకుంది. ఆ అప్పుకు ఈఎంఐలు కట్టాలని బ్యాంకర్లు ఇబ్బంది పెడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తాం. శాటిలైట్ సిటీ మాదిరిగా అందరికీ గృహ సౌకర్యం కల్పిస్తాం. స్థలం ఉన్నవారికి ఇల్లు మంజూరు చేయిస్తాం. గతంలో క్రూసిబుల్ వంటి అనేక పరిశ్రమలు ఉండేవి. అవన్నీ పోయాయి. పారిశ్రామిక అభివృద్ధి అవ సరం.

ప్రశ్న: నర్సరీ రైతులను ఎలా ఆదుకుంటారు?

జ: వైసీపీ పాలనలో నర్సరీ రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. ప్రభుత్వం ఒక్క మొక్క కూడా కొనలేదు. టీడీపీ హయాంలో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం. బోరు పక్కనే బోరు వేసుకునే అవకాశం కల్పించాం. డ్రిప్ ఇరిగేషన్ కూడా ఇచ్చాం. సోలార్ విద్యుత్ వినియోగానికి అవకాశం ఇచ్చాం. ఇంకా ఆదుకోవాలి. నర్సరీలు వల్ల ఈ ప్రాంతానికి గుర్తింపు వచ్చింది. నర్సరీ టూరిజాన్ని అభివృద్ధి చేయాలి. అలాగే మార్కెటింగ్ సదుపాయాన్ని పెంచాలి.

ప్రశ్న: కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజీ సమస్యను ఎలా పరిష్కరిస్తారు?

జ: కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పటిష్టానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళతాం. వచ్చే ఐదేళ్లలో పూర్తి చేస్తాం. విలీన సమస్యను పరిష్కరించి ఎన్నికలు జరిపిస్తాం. బొమ్మూరులో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండేటట్లు కాంప్లెక్స్‌ను పునరుద్ధరిస్తాం. మెయిన్ రైల్వే స్టేషన్ రోడ్డులో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం. గ్రామాలకు మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్లు నిర్మిస్తాం. హైవేలో పలుచోట్ల ఫ్లైఓవర్లు నిర్మాణానికి కృషి చేస్తా. బొమ్మూరులో తెలుగు వర్శిటీ పీఠం ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పూర్తిగా ధ్వంసం అయింది. దానిని విభజించి, ఇక్కడ అభివృద్ధి చేస్తాం.

ప్రశ్న: కార్యకర్తలకు గుర్తింపు ఎలా ఇవ్వబోతున్నారు?

జ: కార్యకర్తలు 40 ఏళ్లుగా నాకు అండగా ఉన్నారు. వారి బతుకులు మారాలి. వాళ్ల కుటుంబ పరిస్థితి, ఆర్థిక పరిస్థితి. బిడ్డల చదువులపై ఆరా తీస్తున్నాను. వారి బతుకులు బాగుపడేలా చేస్తాను. నా కూతురు శిరీషా అమెరికా నుంచి వచ్చి నాకంటే ఎక్కువ కార్యకర్తలతోనూ, ప్రజలతోనూ మమేకమై ప్రచారం చేస్తోంది. - (రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

గుర్తుల కేటాయింపులో వివాదం

గాజుగ్లాసు పోలిన పెన్‌స్టాండు గుర్తు కేటాయింపునకు ప్రయత్నం

వత్తాసు పలికిన వైసీపీ నేతలు

అభ్యంతరం తెలిపిన జనసేన నేతలు నాగబాబు, అజయ్‌కుమార్

చివరకు మరో గుర్తు కేటాయింపు

పిఠాపురం, ఏప్రిల్ 29: జనసేన గుర్తు గాజుగ్లాసును పోలిన పెన్‌స్టాండు గుర్తును మరో పార్టీ అభ్యర్థికి కేటాయించేందుకు ఎన్నికల అధికారులు చేసిన ప్రయత్నం వివాదాస్పదంగా మారింది. నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న గుర్తులు కాకుండా మరో గుర్తు కేటాయించాలంటూ సదరు అభ్యర్థి చేసిన దరఖాస్తును పరిగణలోకి తీసుకునేందుకు అధికారులు ప్రయత్నించడం నిబంధనలకు విరుద్ధమని, ఇది పలు అనుమానాలకు తావిస్తున్నదని జనసేన నేతలు ఆరోపించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. కాగా సదరు అభ్యర్థికి వైసీపీ నేతలు మద్దతుగా నిలవడం గమనార్హం. చివరకు ఆ అభ్యర్థికి మరో గుర్తు కేటాయించడంతో నాలుగు గంటల పాటు కొనసాగిన వివాదం సద్దుమణిగింది. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇక్కడ నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలపై తీవ్ర ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఉన్న 22 మంది అభ్యర్థులకు గానూ 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను సోమవారం ఉపసంహరించుకున్నారు. ఈ ప్రక్రియ అనంతరం గుర్తుల కేటాయింపు ప్రారంభమయింది. గుర్తులు కేటాయిస్తున్న క్రమంలో తెలుగు జనతా పార్టీ తరపున నామినేషన్ వేసిన పెద్దింశెట్టి వెంకటేశ్వరరావుకు గాజుగ్లాసు గుర్తును పోలిన పెన్‌స్టాండు గుర్తు కేటాయించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయకుమార్ అభ్యంతరం తెలిపారు. అతను నామినేషన్ అఫిడవిట్‌తో పాటు బ్యాట్, టార్చ్‌లైటు, మైక్ గుర్తులు అడిగారని, అందులో పెన్‌స్టాండు లేనప్పుడు ఇప్పుడు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనిపై ఆర్వో రామసుందరరెడ్డి స్పందిస్తూ నామినేషన్ దాఖలు సమయంలో పొరపాటున ఆ గుర్తు అడగలేదని, దానిని కేటాయించాలంటూ లెటర్ ఇచ్చారని తెలిపారు. అలా ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరిస్తాయా అని నాగబాబు ప్రశ్నించారు. పొరపాటు జరిగిందని లేఖ ఇస్తే మొత్తం నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని తెలిపారు. ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, తాము ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమయంలో నిబంధనల ప్రకారమే తాము దరఖాస్తు ఇచ్చామని పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. అతనికి మద్దతుగా వైసీపీ నేతలు నిలిచారు. దీనితో రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారులు ఎన్నికల గుర్తుల కేటాయింపు నిబంధనలను పరిశీలించారు. నామినేషన్‌తో పాటు కోరిన గుర్తుల్లోనే కేటాయించాలని నిబంధనలో ఉన్నందున పెద్దింశెట్టి వెంకటేశ్వరరావుకు మైకు గుర్తు కేటాయిస్తున్నట్లు ఆర్వో తెలపడంతో వివాదం సమసింది. సుమారు నాలుగు గంటల పాటు ఈ విషయంపై పిఠాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గాజుగ్లాసు గుర్తుతో పోలిన పెన్‌స్టాండు గుర్తును కేటాయించడం ద్వారా పవన్‌కు పడే ఓట్లను చీల్చాలనే కుట్ర జరిగిందనే అనుమానం తమకు ఉందని నాగబాబు, అజయకుమార్ తెలిపారు. తాము గట్టిగా ప్రశ్నించడంతో ఆర్వో నిబంధనలు పరిశీలించి మరో గుర్తును కేటాయించారని చెప్పారు. ఇది తమ విజయంగా భావిస్తున్నామని వేములపాటి అజయకుమార్ తెలిపారు. వైసీపీ కుట్రలను తాము గమనించి తిప్పికొట్టామని చెప్పారు.

పవన్ రోడ్‌షో వాయిదా

చిత్రాడ, గొల్లప్రోలు పట్టణాల్లో మంగళవారం జరగాల్సిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రోడ్‌షో వాయిదా పడినట్లు జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉండవిల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో మంగళవారం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పవన్ పాల్గొంటారని చెప్పారు.

వేగం.. ప్రాణాలు తీసింది



జతిన్ నవీన్ నెల్లి నవీన్‌కుమార్ వల్లూరి అజయ్

పుట్టినరోజు వేడుకలకు వెళ్లి వస్తూ..

భట్నవిల్లిలో లారీని ఢీకొన్న ఆటో

అక్కడికక్కడే నలుగురు యువకులు మృతి

మరో నలుగురికి తీవ్ర గాయాలు

అమలాపురం రూరల్, ఏప్రిల్ 29: ఆ ఎనిమిది మందీ ప్రాణ స్నేహితులు. వారిలో నలుగురు మైనర్లే. ఒకరికి మాత్రమే వివాహమైంది. ఒకరిది తెల్లవారితే పుట్టినరోజు. ముందుగానే వేడుకలు జరుపుకోవాలని వారంతా ఒకే ఆటోలో యానాం వెళ్లారు. అక్కడే మద్యం సేవించి అర్ధరాత్రి దాటిన తర్వాత తిరిగి వస్తుండగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ భట్నవిల్లి శ్రీవనువులమ్మ ఆలయ సమీపంలో ఎదురుగా వస్తున్న చేపల లోడు లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన జరిగిన కొద్దిసేపటికే అటుగా వస్తున్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తన అనుచరులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులతో కలిసి గాయపడ్డ వారిని హుటాహుటిన అంబులెన్సులో అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.





ఆటో, లారీ

మద్యం మత్తు.. మితిమీరిన వేగం..

మితీమిరిన వేగంతో పాటు మద్యం మత్తు ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమైంది. అమలాపురం తాలూకా సీఐ పి.వీరబాబు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మామిడికుదురు మండలం నగరం గ్రామ శివారు కోటమెరకకు చెందిన కొల్లాబత్తుల జతిన్ అలియాస్ హ్యాపీ (26) తన మిత్ర బృందంతో కలిసి ఆటోలో ఆదివారం యానాం వెళ్లాడు. సోమవారం జతిన్ పుట్టినరోజు కావడంతో ముందుగానే జగ్గన్నపేట సెంటర్‌కు వెళ్లి కొత్త దుస్తులు కొనుగోలు చేసి ఇంట్లో పెట్టాడు. భార్య, కుటుంబ సభ్యులకు బయటకు వెళుతున్నానని చెప్పి వచ్చాడు. తన మిగిలిన ఏడుగురు మిత్రులతో కలిసి ఆటోలో ఒకరోజు ముందుగానే పుట్టినరోజు చేసుకునేందుకు యానాం వెళ్లారు. అక్కడ మద్యం సేవించి ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆటోలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. జాతీయ రహదారిపై భట్నవిల్లి వనువులమ్మ గుడి సెంటర్‌కు వచ్చేసరికి ఎదురుగా చేపల లోడుతో కాకినాడ వైపు వెళ్తున్న లారీని వేగంగా వచ్చి ఢీకొట్టారు. ఆటో డ్రైవింగ్ చేస్తున్న కొల్లాబత్తుల జతిన్ అలియాస్ హ్యాపీ (26), మానేపల్లికి చెందిన వల్లూరి అజయ్ (22), నగరం గ్రామానికి చెందిన సాపే నవీన్ (19), పాశర్లపూడి నెల్లివారి మెరకకు చెందిన నెల్లి నవీన్‌కుమార్ (22) అక్కడికక్కడే మృతిచెందారు. నగరం గ్రామానికి చెందిన మాదాసు ప్రశాంత్‌కుమార్ (16), పెదపట్నంలంక గ్రామానికి చెందిన జాలెం శ్రీనివాసరెడ్డి (17), పాశర్లపూడికి చెందిన మల్లవరపు వినయ్‌బాబు (17), మర్లపూడి లోకేష్ (17) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అమలాపురం తాలూకా సీఐ పి.వీరబాబు, తాలూకా ఎస్ఐ వై.శేఖర్‌బాబు, అల్లవరం ఎస్ఐ జి.హరీష్ సిబ్బందితో కలిసి సంఘటనాస్థలానికి చేరుకున్నారు. అప్పటికే తన సిబ్బందితో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని హుటాహుటిన అంబులెన్సులో అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.



జతిన్ మృతదేహం



నవీన్ మృతదేహం నవీన్‌కుమార్ మృతదేహం



అజయ్ మృతదేహం

వీరిలో మాదాసి ప్రశాంత్‌కుమార్‌కు అత్యవసరంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. ప్రశాంత్‌కుమార్‌తో పాటు జాలెం శ్రీనివాసరెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. జతిన్ ఎలక్ట్రీషియన్ పనులతో పాటు మ్యారేజ్ ఈవెంట్లు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఆరేళ్ల క్రితం ఆశాదేవితో వివాహమైంది. వీరికి ఐదేళ్ల కుమార్తె ఆత్య, ఏడు నెలల కుమారుడు ఉన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం తల్లులు గల్ఫ్‌కు..

పేద కుటుంబాలకు శోకం

ప్రమాదంలో మృతి చెందిన నలుగురూ నిరుపేద కుటుంబాలకు చెందినవారే. పిల్లలకు ఆర్థిక భరోసాతో కూడిన మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయా కుటుంబాల్లోని తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లారు. స్థానికంగా పిల్లలను అమ్మమ్మలు సాకుతున్నారు. ఈ ప్రమాద ఘటన ఎక్కడో దూరంగా ఉన్న తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. నగరం కోటమెరకకు చెందిన సాపే నవీన్ డిగ్రీ చదువుతున్నాడు. తండ్రి శ్రీనివాస్ కూలి పనులు చేస్తుండగా తల్లి రత్నకుమారి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లింది. వారికి నవీన్ ఒక్కగానొక్క బిడ్డ. అమ్మమ్మ బత్తుల మేరికుమారి నవీన్‌ను సాకుతోంది. ఇక పాశర్లపూడి నెల్లివారి మెరకకు చెందిన నెల్లి నవీన్‌కుమార్ ఇటీవల కొత్త ఆటో కొనుక్కున్నాడు. తండ్రి ఏడుకొండలు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండగా తల్లి మంగాదేవి పదేళ్లుగా కుటుంబ పోషణ కోసం మస్కట్‌లో ఉంటోంది. నవీన్ కుమార్‌కు ఒక సోదరుడు ఉన్నాడు. రోడ్డు ప్రమాదంలో బిడ్డ చనిపోయాడని తెలియడంతో ఏడుకొండలు రోదిస్తున్న తీరు అందరినీ కలచివేసింది. మానేపల్లి శివారు ఎల్‌బీసీ కాలనీకి చెందిన వల్లూరి అజయ్ ఇంటర్మీడియట్ చదివాడు. తల్లిదండ్రులు శ్రీనివాసరావు, కుమారి గల్ఫ్ దేశాల్లో ఉన్నారు. గత నెలలో తల్లి కుమారి ఇంటికి వచ్చి మళ్లీ ఉపాధి కోసం వెళ్లిపోయింది. అజయ్ పెద్ద కుమారుడు.

టీడీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ

వై.రామవరం, ఏప్రిల్ 29: వై.రామవరం మండలం ఎగువ ప్రాంతమైన బొడ్డగండి పంచాయతీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ప్రస్తుత వైసీపీ నాయకుడు కొర్రా మోహనరావు సోమవారం తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరమణారెడ్డి, డొంకరాయి ఎంపీటీసీ కరక వెంకటరమణ ఆధ్వర్యంలో చేరిన కొర్రా మోహనరావుతో పాటు మరో 40 మంది వైసీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థిని మిరియాల శిరీషదేవి పార్టీ కండువాలతో ఆహ్వానించారు. వైసీపీ వ్యతిరేక విధానాలకు విసుగెత్తి టీడీపీలోకి చేరినట్లు తెలిపారు.

గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తాం

- సీపీఎం(ఎంఎల్) ఎమ్మెల్యే అభ్యర్థి రామారావు

వై.రామవరం, ఏప్రిల్29: తనకు ఓటేసి గెలిపిస్తే గిరిజన గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని సీపీఎం(ఎంఎల్) రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు సోమవారం వై.రామవరంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. గిరిజన హక్కులను కాలరాస్తున్న వైసీపీ, కూటమి పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి శాంతిరాజు, సీపీఎం జిల్లా నాయకులు జి.రామకృష్ణ, ఆంజనేయులు, మల్లిఖార్జున, దుర్గ, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నంలో 20 కుటుంబాలు బీజేపీలో చేరిక

సీతానగరం, ఏప్రిల్ 29: పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆదివారం ఎన్‌డీఏ కూటమి ప్రచారంలో భాగంగా పురుషోత్తపట్నంలో ప్రచారం సందర్భంగా ఆ గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన సుమారు 20 కుటుంబాలు బీజేపీలో చేరాయి. వీరికి పురందేశ్వరి బీజేపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో వైసీపీ సచివాలయ కన్వీనర్ కొండు రమేష్ బాబు, చెరుకూరి వెంకటేశ్వరరావు, వెంపాటి రత్నాజీ, వెంపాటి సూర్యకుమారి, కొండు రమాదేవి, నల్లూరి హరిబాబు, కాండ్రు రాములు, యనమదల రామకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

చింతూరు, ఏప్రిల్ 29 : చింతూరు సబ్ స్టేషన్‌లో చోటుచేసుకున్న మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం డివిజను పరిధిలో సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని ఏపీఈపీడీసీఎల్ ఏడీఈ మలాకి సోమవారం తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అంతరాయం కలుగుతుందన్నారు. చింతూరులో ఉన్నటువంటి సబ్‌స్టేషన్‌లో సరఫరా నిలపివేసి దాని స్థానంలో ఎటపాక సబ్‌స్టేషన్ నుంచి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

మిస్టర్ సీఎం నీ గారడీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు

- విలేకరుల సమావేశంలో ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: మిస్టర్ సీఎం జగన్ రెడ్డి నువ్వు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మడంలేదని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని టీడీపీ ఎన్నికల కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రకటించిన మేనిఫెస్టో అంకెలగారడీ అబద్ధాలు తప్ప విషయంలేదన్నారు. వైసీపీ మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని చెప్పిన జగన్ 99 శాతం అమలు చేశామని అబద్ధాలు చెప్పాడన్నారు. వాస్తవాలను విశదీకరించే పవిత్రమైన గ్రంథాఆలను తన మేనిఫెస్టోతో పోల్చి అపవిత్రం చేశాడని మండిపడ్డారు. ప్రజలు గమనించండి మేనిఫెస్టోలో సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారు చెయ్యలేదు. కరెంట్ చార్జీలు తగ్గిస్తానన్నాడు చెయ్యలేదు, ఇసుక, పెట్రోల్, డీజిల్ ధరలు2 నియంత్రిస్తానన్నాడు జరగలేదు. 25 లక్షల ఇల్లు నిర్మిస్తామని మాట తప్పాడు. అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు, హోంగార్డు జీతాలు తెలంగాణ కంటే వెయ్యిరూపాయలు అధనంగా పెంచుతానని మాట తప్పాడు, మెగా డీఎస్సీ ఊసేలే దు. సీపీఎస్ రద్దు మర్చిపోయాడు, ఇలా చూస్తే 85 శాతం పైన హామీలు అమలు చెయ్యని పరిస్థితి ఉందన్నారు. ఇక రాజధాని విషయం చూద్దాం అమరావతే రాజధాని వైసీపీ దానికి కట్టుబడి వుందన్న పెద్ద మనిషి ఈరోజు మూడు రాజధానాలు ఆట ఆడుతున్నాడన్నారు. ఇప్పుడు కొత్తగా 2024 ఎన్నికల కోసం మెనిఫెస్టో అని చెబుతున్నాడు. నవరత్నాలకు అదనంగా కొన్ని హామీలు తీసుకువచ్చి మరలా ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే షరతులు లేకుండా చదువుకునే పిల్లందరికీ రూ.15వేలు చొప్పున ఇచ్చే బాధ్యత కూటమి తీసుకుంటుందన్నారు. పింఛన్లు పెంపు కూడా వైసీపీ దగా చేస్తుందన్నారు. కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్‌లో పింఛన్లు రూ.4వేలకు పెంచుతుందని చెప్పారు. అదికూడా ఈ ఏప్రిల్ నుంచి రూ.4వేలు చేస్తున్నామని వీళ్ళు ఇచ్చిన మూడు వేలు, మేలో వెయ్యి, జూన్, జూలైలో కలిపి మొత్తం రూ.7వేలు పింఛను ఇచ్చే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుందన్నారు. ప్రతి మహిళకు ఏడాదికి రూ.18వేలు ఇస్తామన్నారు. దుల్హన్ పథకం తాము రూ.50 వేలు ఇస్తే జగన్ దానిని రూ.లక్షకు పెంచి ఈ ఐదేళ్లలో ఇవ్వకుండా షరతులు పెట్టి పది చదివి వుండాలని, నిబంధనలు పెట్టి ఈ పథకంలో ఎవ్వరికీలబ్ది చేకూర్చలేదన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టిఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఆర్గనైజింగ్ సెక్రటరీ మరుకుర్తి రవియాదవ్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు బుడ్డిగ రవి, క్లస్టర్ ఇంచార్జీ కంటిపూడి శ్రీనివాస్, నగర కోశాధికారి శెట్టి జగదీష్ పాల్గొన్నారు.

నిబంధనలను ఖాతరు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలి

మోతుగూడెం, ఏప్రిల్ 29 : ఎన్నికల నియమ నిబంధనలు ఖాతరు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సంయుక్తంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దేవయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మా ట్లాడుతూ మండలంలోని తూలుగొండ గ్రామంలో వైసీపీ అండతో బంధం రాం బాబు, సోడె జోగయ్య, వెట్టి కాంతమ్మల ఇళ్ళ వద్ద తాగు నీటి బోరింగులు రాత్రి సమయంలో వేశారన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే క్రమంలో అధికార పార్టీ మెప్పు పొందేందుకు ఎంపీడీవో, పంచాయతీ రాజ్, ఇంజనీరింగు అధికారులు ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తున్నారని వారు ఆరోపించారు.

దుప్పలపూడిలో అగ్నిప్రమాదం

- రెండిళ్లు దగ్ధం ● పెళ్లింట విషాధం
- పెళ్లికి తెచ్చుకున్న రూ.2.30లక్షల నగదు, బంగారు ఆభరణాలు బుగ్గిపాలు
- బాధితులను పరామర్శించిన పురందేశ్వరి, నల్లమిల్లి

అనపర్తి ఏప్రిల్ 29: అనపర్తి మండలం దుప్పలపూడిలో ఆదివారం అర్ధరాత్రి దాటాక జరిగిన అగ్ని ప్రమాదంలో రెండిళ్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారంతా కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెనుముచ్చు వీర్రాజు కుటుంబంలో రెండురోజుల్లో పెండ్లి ఉండటం ఇంతలోనే అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోవడంతో కుటుంబం రోడ్డున పడింది. తెల్లవారితే కుమార్తెను పెండ్లి కుమార్తెను చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈలోగా ఆ కటుంబానికి తీరని అన్యాయం జరిగింది. పెండ్లి కోసం మూడు లక్షల అప్పు తెచ్చిన వీర్రాజు అప్పటికే రూ.70వేల వరకు ఖర్చు చేయడం మిగిలిన సొమ్మును బీరువాలో దాయడంతో ఆ సొమ్ములతో పాటు బంగారు ఆభరణాలు కూడా అగ్నికి ఆహుతి కావడంతో వీరి కుటుంభంలో తీవ్ర విషాధం నెలకొంది. ప్రమాదవార్త తెలుసుకున్న ఎన్డీయే ఎంపీ అభ్యర్థిని పురందేశ్వరి, అసెంబ్లీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వారిని పరామర్శించారు. త్వరలోనే ఎన్డీయే ప్రభుత్వం రానుందని బాధిత కుటుంబాలకు తగిన విధంగా సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు.



దుప్పలపూడిలో అగ్నికి ఆహుతైన పూరిల్లు

ఎన్టీఆర్ బిడ్డగా వచ్చా ఆశీర్వదించండి

అనపర్తి రోడ్‌షోలో బీజేపీ నేత పురందేశ్వరి, ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి రామకృష్ణారెడ్డి



పీరా రామచంద్రపురంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో వైసీపీ నుంచి బీజేపీలో చేరిన కార్యకర్తలు

అనపర్తి, ఏప్రిల్ 29 : ఆంధ్రుల ఆరాధ్యదైవం అన్న ఎన్టీఆర్ బిడ్డగా మీ అందరి ఆడపడుచుగా మీ ముందుకు వచ్చానని నన్ను ఆశీర్వదించాలని రాజమహేంద్రవరం ఎన్డీయే ఎంపీ అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. సోమవారం అనపర్తి నియోజకవర్గంలోని అనపర్తి, రంగంపేట మండలాల్లో ఆమె అనపర్తి ఎన్డీయే బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఉదయం ఎనిమిది గంటలకు రామవరంలోని నల్లమిల్లి నివాసానికి చేరుకు న్న ఆమె నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతిని పరామర్శించారు. ఈ సందర్భంగా తమ కుటుంబానికి మూలారెడ్డి కుటుంబానికి ఉన్న అవినాభా వ సంబంధాన్ని ఆమె నెమరువేసుకున్నారు. అనంతరం మండలంలోని పులగుర్త గ్రామం నుంచి ప్రారంభించిన రోడ్‌షో పులగుర్త, పెదపర్తి, కుతుకు లూరు, రామవరం, మహేంద్రవాడ, పొలమూరు, అనపర్తి, దుప్పలపూడి గ్రామాల మీదుగా పీరా రామచంద్రపురం చేరుకుంది. ప్రతిచోట వీరికి మహిళలు హారతులతో స్వాగతం పలికారు. పలుచోట్ల పురందేశ్వరికి గుమ్మడి కాయలతో దిష్టితీసి హారతులిచ్చారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మా ట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో తనకు చూపుతున్న ఆదరణ మరువలేనన్నారు. అనంతరం ఆమె రంగంపేట మండలంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు, సుధాకరరెడ్డి, వైజాగ్ శ్రీను, పడాల వెంకట రామారెడ్డి, ఆళ్ల గోవిందు, సత్తి దేవదానరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ, టీడీపీ, జనసేనలోకి చేరికలు

ఐదేళ్లుగా రాక్షస పాలనతో విసుగు చెందిన వైసీపీ కార్యకర్తలు బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలోకి చేరుతున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరిఅన్నారు. సోమవారం అనపర్తి మండలం పీరా రామచంద్రపురంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కర్రి బులిరెడ్డి తన మిత్ర బృందం వందమందితో కలిసి బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దత్తు, నాయకురాలు హారిక, ఎన్డీయే నాయకులు ద్వారంపూడి తాతారెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

పురందేశ్వరి, రామకృష్ణారెడ్డి రోడ్‌షో

రంగంపేట: రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి , అనపర్తి ఎన్డీయే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు సోమవారం రంగంపేట మండలం వీరంపాలెం, జి.దొంతమూరు, ముకుందవరం, రంగంపేట, వడిశలేరు, ఎస్టీరాజాపురం, ఈలకొలను గ్రామాల్లో రోడ్‌షోకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రదానకార్యదర్శి అళ్ళ గోవింద్, బీజెపి కన్వీనర్ శివరామకృష్ణరాజు, నీలపాల త్రిమూర్తులు, పడాల రాము, వెలుగుబంటి సత్తిబాబు, ఉద్దండ్రావు శ్రీను, పోతుల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



రంగంపేట మండలం రోడ్‌షోలో కమలం గుర్తు చూపుతున్న ఎన్డీయే ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి



కుతుకులూరులో పురందేశ్వరి రోడ్‌షోలో నల్లమిల్లికి, పురందేశ్వరులకు దిష్టి తీస్తున్న మహిళ



ఎ.దొంతమూరులో గ్రామస్తులకు నమస్కరిస్తున్న పురందేశ్వరి, రామకృష్ణారెడ్డి

ఏజెన్సీ సమాచారం

రంప బరిలో 12 మంది అభ్యర్థులు

● నామినేషన్ల ఉప సంహరణ నిల్ ● బ్యాలెట్‌లో ఎవరి స్థానం ఎక్కడో తేలింది

రంపచోడవరం, ఏప్రిల్ 29: రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం బరిలో 12 మంది అభ్యర్థులు పోటీకి నిలిచారు. ఈనెల 26న నామినేషన్ల పరిశీలనానంతరం అర్హులుగా 12 మంది అభ్యర్థులు ఉండగా, సోమవారం వారిలో ఎవరూ తమ నామినేషన్లను ఉపసంహరించుకోలేదు. దీంతో 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రశాంతకుమార్ స్పష్టం చేశారు. అక్షర క్రమం ఆధారంగా జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి మొదటిగా అభ్యర్థులను కూర్చి వారి పార్టీ గుర్తులను వారికి కేటాయించారు. ఈ ప్రకారం మొదటి స్థానంలో బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థి కాకూరు కన్నంరెడ్డి ఏనుగుగుర్తు పొందారు. రెండవ స్థానంలో వైసీపీ అభ్యర్థి నాగులాపల్లి ధనలక్ష్మి ఫ్యాను గుర్తుతోనూ, మూడవ స్థానంలో తెలుగుదేశం అభ్యర్థి మిరియాల శిరీషదేవి సైకిలు గుర్తుతోనూ, నాల్గవ స్థానంలో సీపీఎం అభ్యర్థి లోతా రామారావు సుత్తి-కొడవలి-నక్షత్రం గుర్తుతోనూ బరిలో నిలిచారు. 5నుంచి 7స్థానాలు గుర్తింపు పొందని రాజకీయ పార్టీ అభ్యర్థులు కాగా, 8 నుంచి 12 వరకూ స్వతంత్ర అభ్యర్థులుగా నిలిచారు. అభ్యర్థుల కూర్పు, గుర్తుల కేటాయింపు అంకం పూర్తి కావడంతో అభ్యర్థులు తమ నమూనా బ్యాలెట్ పత్రాలతో ప్రచారం వేగం పెంచుకునేందుకు సిద్ధమవుతున్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే నిర్వహణ

● ఎన్నికల పరిశీలకుడు వివేకనందన్


మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు వివేకనందన్, జిల్లా ఎన్నికల అధికారి విజయసునీత

రంపచోడవరం, ఏప్రిల్ 29: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకే నిర్వహిస్తామని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.వివేకనందన్ రాజకీయ ప్రతినిధులను విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన పాడేరు జిల్లా కలెక్టరు కార్యాలయం నుంచి రంపచోడవరం నియోజకవర్గంలో పోటీలో ఉన్న 12 మంది అభ్యర్థులు, ఆయా పార్టీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వచ్చేనెల 3, 4, 5వ తేదీలలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కమీషనింగ్ నిర్వహిస్తామన్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలు వీడియో గ్రాఫింగ్ చేయించాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయసునీత మాట్లాడుతూ మే 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదున్నర వరకు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. రంపచోడవరం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై వివరించారు. కార్యక్రమంలో తహశీల్దారు ఎ.కృష్ణజ్యోతి, డీటీలు శ్రీధర్, శివ, రాజు, విశ్వనాథ్, బాలాజీ, చైతన్య, సరిత, సత్యనారాయణ, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

డీబీటీ విధానంలో పింఛన్లు పంపిణీ

రంపచోడవరం, ఏప్రిల్ 29: మే, జూన్ నెలలకు సంబంధించిన సామాజిక భద్రతా పింఛన్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డీబీటీ సిస్టం ద్వారా 75 శాతం మందికి నేరుగా లబ్ధిదారుల ఆధార్ లింక్ అయిన బ్యాంక్ ఎకౌంట్‌కు జమచేస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమవారం ప్రకటనలో తెలిపారు. మిగిలిన 25శాతం మంది లబ్దిదారులకు పంచాయతీ, సచివాలయ కార్యదర్శుల ద్వారా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తామన్నారు.

కూటమి అభ్యర్థి మిరియాల శిరీషని గెలిపించండి

మోతుగూడెం, ఏప్రిల్ 29: చింతూరు మండలం మోతుగూడెంలో సోమవారం టీడీపీ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి మిరియాల శిరీష విస్తృత ప్రచారం నిర్వహించారు. మోతుగూడెం పురవీధుల్లో మిరియాల శిరీషకు హారతి ఇచ్చి ఘనస్వాగతం పలికారు. సుకుమామిడి రోడ్‌షోలో అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు. పొల్లూరు ఫోర్ బై, ఇంతలూరు వాగు, ఒడియా క్యాంపు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ప్రజసమస్యల పరిష్కారానికి నిరంతరం తన ఇంటి తలుపులు తెరిచి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, రమణారెడ్డి,మడివి రాజు, కొత్తపల్లి మాజీసర్పంచ్ లక్ష్మయ్య,మోతుగూడెం టీడీపీ సీనియర్ నాయకులు పాసి రమణ, ధారబాబు, అంగ శ్రీను, ఏసు, ఒలయ్య, మోతుగూడెం వాగు, ఏసు, గౌతమ్, చిన్న, సాయి, జనసేన యూత్‌భీమరాజు, రాంప్రసాద్, సాయి,ప్రసాద్ తదితరులు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

● వై. రామవరం బొడ్డగండి పంచాయతీలో టీడీపీ ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష విస్తృత ప్రచారం నిర్వహించారు. డొంకరాయిలో రోడ్‌షోలో నుంచి సింధువాడ, మెట్టగూడెం, బొడ్డమామిడి, పాలగడ్డ, మంగంపాడు, నల్లగూడెం,మర్రిగూడెం, బుర్రకోట, రాజు క్యాంపుస్, జెండా కోవు, బచ్చులూరు గ్రామాల మీదుగా సాగింది.రాజు క్యాంపు గ్రామంలో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీలు కోరా మోహన్‌రావు, కంచం పద్మ కూటమి అభ్యర్థి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి జాయిన్ అయిన వారికికూటమి అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఐదుగురు బీజేపీ నాయకులపై వేటు

చింతూరు, ఏప్రిల్ 29 :తమ పార్టీకి చెందిన ఐదుగురు నాయకులపై పార్టీ నియమ నిబంధనల మేరకు వేటు వేస్తున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య పేర్కొన్నారు. ఈ మేరకు అయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుంజం సత్యనారాయణమ్మ, తుర్రం అశోక్, సోడె రమేష్, మోసం నరేష్, కుర్సం ప్రసాద్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వెంకయ్య తెలిపారు. పార్టీ పదవులను అనుభవిస్తూ, పార్టీని బలహీన పర్చే దిశగా వీరి తీరు సాగుతున్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందన్నారు.

రేపటి నుంచి ధవళేశ్వరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ సప్లిమెంటరీ విద్యార్థులకు (ఐపీఈఫిబ్రవరి-2024లో హాజరుకాని వారితోసహా) మే1 నుంచి 4వరకూ ధవళేశ్వరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రాంతీయ పర్యవేక్షణా ధికారి ఎన్ఎస్‌వీఎల్ నరసింహం తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ, మళ్లీ 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. ధవళే శ్వరంలో తప్ప జిల్లాలోని మరెక్కడా ప్రాక్టికల్స్ నిర్వహించమని. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్స్ గమనించివిద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఒక్కచాన్స్ ఇచ్చినందుకు సర్వనాశనం చేశాడు


సద్దలు అమ్మే మహిళతో మాట్లాడుతున్న ఆదిరెడ్డి శ్రీనివాస్ ,అనుశ్రీ , న్యాయవాదులతో ప్రచారం చేస్తున్న ఆదిరెడ్డి

● ప్రజాదరణ కూటమికే - గెలుపు ఖాయం
● ప్రచారంలో అభ్యర్థి ఆదిరెడ్డి, ఎమ్మెల్యే భవాని, జనసేన నేత అనుశ్రీ

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: ఒక్క చాన్స్ అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, జనసేన నగరం ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణలు అన్నారు. సోమవారం స్థానిక 14వ డివిజన్‌లో ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ సత్యనారాయణలు, 22వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీలు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈసందర్భంగా ప్రజలను, చిరువ్యాపారులను, కార్మికులను, కూలీలను, గృహిణిలను స్వయంగా కలిపి సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోను, ఆదిరెడ్డి వాసు రూపొందించిన లోకల్ మేనిఫెస్టో కరపత్రాలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశాడన్నారు. డబ్బుల కోసం ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఇక రాజమహేంద్రవరం విషయానికి వస్తే సుందరీకరణకు అభివృద్ధికి తేడా తెలియని మార్గాని భరత్‌రామ్ వంటి వారు రాజకీయాలకు పనికిరారని ప్రజాప్రతినిధులుగా అస్సలు పనికి రారన్నారు. ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపైన, ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన ఓట్లు వేసి అఖంఖ మెజార్టీతో గెలిపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమలలో శెట్టిబలిజి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, ఎమ్ఆర్‌పిఎస్ ఉత్తంద్రా రిజనల్ ఇంచార్జీ ముమ్ముడి వరపు చిన్నసుబ్బారావు, రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీ కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, టీఎస్‌టీయూసీ ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి రాజ్‌కుమార్, ఎస్సీసెల్ అధికార ప్రతినిధి ఈతలపాటి కృష్ణ, తెలుగు యువత అధికార ప్రతినిధి ఈతలపాటి రవి, తెలుగు మహిళా నగరకమిటీ కార్యదర్శి కర్రం లక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ కూరాకుల తులసీ, టీడీపీ నగర కోశాధికారి శెట్టి జగదీష్, 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు, సిద్దు, ఎమ్ఎన్ రావు, ట్రేడర్స్ సెల్ నగర ప్రధాన కార్యదర్శి నిమ్మలపూడి గోవింద్, నల్లం ఆనంద్, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను గెలిపించాలని టీడీపీ సీనియర్ నాయకుడు, న్యాయవాది దారా శేషుకుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీఎమ్మెల్సీ ఆదిరెడ్డిఅప్పారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక 47వ డివిజన్‌లో రాష్ట్ర న్యాయవాదుల వెల్ఫేర్ కమిటీ జనరల్ సెక్రటరీ ధర్నాలకోట వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి సత్యనారాయణలతో కలసి ఇంటింటా ప్రచారం చేశారు.

500 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరిక

రాజమహేంద్రవరం 31, 32, 38 డివిజన్లకు చెందిన సుమారు 500 పైబడి వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. ఈసందర్భంగా ఆయా డివిజన్లలో జరిగిన కార్యక్రమాల్లో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీలోకి చేరిన మైనార్టీ, ఎస్సీ నాయకులను, కార్యకర్తలను పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు.



కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను ప్రజలు అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, 32వ డివిజన్‌లో టీడీపీపార్టీలోకి చేరిన కార్యకర్తలతో ఆదిరెడ్డి శ్రీనివాస్

పింఛన్ల సొమ్ములు బ్యాంక్ ఖాతాలకు జమ

బిక్కవోలు, ఏప్రిల్ 29: మండలంలోని వివిధ పింఛనుదార్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే నెల పింఛను సొమ్మును వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని ఎంపీడీవో వి. విజయలక్ష్మి సోమవారం తెలిపారు. అలాగే వృద్ధులు, వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి, దివ్యాంగులకు ఇళ్లకు సచివాలయ సిబ్బంది వెళ్లి నేరుగా వారికి పింఛను సొమ్మును నగదు రూపంలో అందజేస్తారన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో జగ్గంపేట జట్టు విజయం

రంగంపేట, ఏప్రిల్ 29: రంగంపేట మండలం వడిశలేరు గ్రామంలో ఈనెల 6వ తేదీన బుల్లిదొర, రవికుమార్ మెమోరియల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 42 జట్లు పాల్గొన్నాయి. సోమవారం సాయంత్రం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో వడిసలేరు జట్టుపై జగ్గంపేటజట్టు విజయం సాధించింది. మొదటి బహుమతిగా జగ్గంపేట విన్నర్ జట్టుకు రూ.22222, రెండవ బహుమతిగా వడిశలేరు రన్నర్ జట్టుకు రూ.11111, మూడవ బహుమతిగా చంద్రేడు జట్టుకు రూ.55555 అందించారు.ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ కొల్లాటి ఇశ్రాయేలు మాట్లాడుతూ వడిశలేరులో ఇటీవల మరణించిన కొల్లి బుల్లిదొర, నీతిపూడి రవికుమార్ స్నేహితులను గుర్తు చేసుకుంటూ గేమ్స్ నిర్వహించడం చాలా మంచి ఆలోచన అన్నారు. బుల్లిదొర, రవికుమార్ స్నేహితులను ఆయన అభినందించారు.

రాష్ట్రం కోసం ఢిల్లీలో రుద్రరాజు దీక్ష

▸ పీసీసీ రాష్ట్రాధ్యక్షురాలు షర్మిళారెడ్డి..
రాజమహేంద్రవరంలో రోడ్‌షో


గిడుగును కలిసిన ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: రాజమహేంద్రవరం కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేస్తున్న గిడుగు రుద్రరాజు చాలా మంచివాడని, రాష్ట్రం కోసం ఢిల్లీలో దీక్ష చేసిన నాయకుడని, ఆయన్ను గెలిపించండి అని పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరం ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రోడ్డు షోలో ఆమె మాట్లాడారు. రాజమహేంద్రవరం ఎంపీగా రుద్రరాజును గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతారన్నారు. అనంతరం రుద్రరాజు మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగింది తప్పితే ఈ పదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. నన్నయ యూనివర్శిటీ, ఎయిర్ పోర్ట్, నాలుగో బ్రిడ్జి నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు పార్టీ కార్యాలయంలో గిడుగురుద్రరాజు కలిసి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ రంగ సంస్థలోనే ఎల్ఐసీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా


సమావేశంలో మాట్లాడుతున్న దీపక్ మిశ్రా

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకమని, ప్రతిఓటరు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునే వాతావరణం కల్పించడం ప్రభుత్వ యంత్రాంగం విధి అని సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర పోలీసు ప్రత్యేక అబ్జర్వర్ దీపక్‌మిశ్రా పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎస్పీ జగదీశ్ తదితర అధికారులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిశ్రా మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా ఓటువేసేలా పోలీసు వ్యవస్థ విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల్లో నిర్వహించే విధులు ఎంతో కీలకమన్నారు. ఎలాంటి భేదభావాలు లేకుండా పోలీసులు పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా ముందస్తుగా ప్రణాళిక ప్రకారం భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ, హోమ్ ఓటింగ్‌పై తీసుకున్న చర్యలపై పలు సూచనలు చేశారు. ఫేక్ న్యూస్ విషయంలో తక్షణం స్పందించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా తీసుకున్న చర్యల గురించి మిశ్రాకు కలెక్టర్ మాధవీలత వివరించారు. ఎస్పీ జగదీశ్ మాట్లాడుతూ జిల్లాలో 175 పోలింగ్ కేంద్రాల లొకేషన్స్‌లో 405 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. తగు విధంగా భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇప్పటికే 88 నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేశామని, బైండోవర్‌కి సంబంధించి 943 కేసులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై 29 కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో అదనపు డీజీపీ శంకబ్రత బాగ్చి, జేసీ తేజ్ భరత్, జిల్లా ఎన్నికల పరిశీలకులు అరవింద్, వ్యయ పరిశీలకులు రోహిత్‌నగర్, జై అరవింద్, నితిన్ కురియన్, అదనపు ఎస్పీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

● ఎన్నికల పరిశీలకుడు బాలసుబ్రహ్మణ్యం

అనపర్తి, ఏప్రిల్ 29: అనపర్తి నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకదృష్టి సారించాలని ఎన్నికల పరిశీలకుడు కె. బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం ఆయన అనపర్తిలో ఆర్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అనపర్తి కెనాల్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని కొప్పవరంలో గత ఎన్నికలలో వివాదం చోటుచేసుకున్న పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్వో మాధురితో పలు అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట తహసీల్దార్ సునీల్‌బాబు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్లకు సహకారం అందిస్తాం

● గోరంట్ల, ఆదిరెడ్డి హామీ


కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో మాట్లాడుతున్న ఎల్ఐసీ ఏజెంట్లు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: ఎంతోమంది జీవితాలకు భరోసా కల్పించడానికి వా రి కుటుంబాలకు శ్రేయోభిలాషిగా ఉండే ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్‌కు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరిలు హామీ ఇచ్చారు. సోమవారం అసోసియేషన్ అధ్యక్షుడు ఆది మూలం సాయిబాబా ఆధ్వర్యంలో ఎల్ఐసీ ఏజెంట్లు స్థానిక తిలక్ రోడ్డులోని టీడీపీ ఎన్నికల కార్యాలయానికి వచ్చి ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను మార్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతును ప్రకటించారు. దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం గోరంట్ల బుచ్చయ్యచౌదరి నివాసానికి వెళ్లి ఆయన్ను కలిసి శాలువాతో సత్కరించారు. మద్దతును తెలిపారు. ఎల్ఐసీ ఏజెంట్ల సమావేశం వంటి నిర్వహణకు భవనంలేక ఇబ్బందులు పడుతున్నామని రూరల్, అర్బన్ బ్రాంచ్‌లలో సుమా రు 1150 మంది ఎల్ఐసీ ఏజెంట్లు ఉన్నామని సిటీ , రూరల్ ప్రాంతాల్లో లక్ష ఓట్లు ప్రభావితం చేయగలమని వివరించారు. అభ్యర్థులు ఇద్దరు ఎల్ఐసీ అసోసియేషన్‌కు హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ల సంఘం ఉపాధ్యక్షుడు మట్టా సత్యనారాయణ , సెక్రటరీ రవికుమార్, ట్రెజరర్ వై.మోహన్, డివిజనల్ ఈసీ సభ్యులు కొత్త సత్యనారాయణ ఏజెంట్లు పాల్గొన్నారు.

‘రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి’

రాజవమహేంద్రవరం కల్చరల్ ఏప్రిల్ 29: మోటారు, రవాణా రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి రాజకీయపార్టీలు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇందుకు సంబంధించిన నిర్దిష్టమైన విధి విధానాలను తమ పార్టీల మేనిఫెస్టోలలో ప్రకటించాలని రవాణారంగ సంక్షేమ ప్రతినిధులు, జేఏసీ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముచ్చకర్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల తర్వాత అత్యధిక జనాభా లారీ, టాక్సీ ఆటో, బస్సు డ్రైవర్లు, వర్కర్లు, మెకానికల్, ఎలక్ట్రికల్, పెయింటింగ్ తదితర కార్మికులు రవాణా రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులనందరినీ శ్రామికులుగా గుర్తించి అందరికీ మేలు జరిగేలా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారని, రాష్ట్రంలోని 40 లక్షలమంది కార్మికులను నిరుత్సాహపరిచారని అన్నారు. వాహన మిత్ర పథకం కింద ఇస్తున్న రూ.10 వేలు వాహన యజమానులకు మాత్రమే అందుతున్నదని, ప్రొఫెషనల్ డ్రైవర్లలను కూడా లబ్ధిదారులుగా చేయమని ఎన్నిసార్లు విన్న వించినా ఏమాత్రం స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 లక్షలకు పైగా ఉన్న మోటారు కార్మికుల డిమాండ్లు మేనిఫెస్టోలో పెట్టి మా సమస్యలను పరిష్కరించిన వారికే మా మద్దతు ప్రకటిస్తామని అన్నారు. లారీ, టాక్సీ, ఆటో, వ్యాన్ మెకానిక్కులు, ఎలక్ట్రికల్, పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే గోకవరానికి డిగ్రీ కళాశాల తీసుకొస్తా

● ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట కూటమి అభ్యర్థి నెహ్రూ


గోకవరంలో ప్రచారం నిర్వహిస్తున్న నెహ్రూ

గోకవరం, ఏప్రిల్29: రానున్న ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గోకవరంనకు డిగ్రీ కళాశాల తీసుకొస్తానని జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన గోకవరంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నెహ్రూకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులు ఇచ్చారు. చదువుల నిమిత్తం ఎంతో మంది విద్యార్థులు దూరప్రాంతాలకు తరలి వెళ్తున్నారని, తాను ఎమ్మెల్యేగా గెలుపొందితే గోకవరంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానన్నారు. పోలవరం నిర్వాసితులు కూడా గోకవరంలో నివాసం ఉండడంవల్ల ఆయా విద్యార్థులకు కూడా డిగ్రీ కళాశాల ఏర్పాటు ఎంతగానో దోహద పడుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఫీజు రియంబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.

పలువురు వైసీపీలో చేరిక

మండలంలోని రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన సుమారు 200 మంది వైసీపీ కార్యకర్తలు సోమవారం ఆపార్టీని వీడి నెహ్రూ సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే గోకవరం మాజీ సర్పంచ్ దాసరి బుల్లి కృష్ణ తన అనుచరులతో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో దళితులకు తీరని అన్యాయం

● 27 పథకాలను రద్దు చేశారు ● 17వ వార్డులో గోరంట్ల ప్రచారం


17వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి

కడియం/రాజమహేంద్రవరంరూరల్, ఏప్రిల్ 29: రాజమహేంద్రవరం 17వ వార్డులో సోమవారం టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ గోరంట్ల కార్యక్రమం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆయన కుమార్తె కంఠమనేని శిరీషలు పాల్గొన్నారు. వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి చేతుల మీదుగా వాసంశెట్టి దుర్గారావు, పురుషోత్తమ్, ఈశ్వర్‌తేజ, కె.సూరిబాబు, కందనాల సూరి, జమ్మలముడి పురుషో త్తం పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు టీడీపీ నాయకులు, వార్డు ఇన్‌చార్జి రొంపిచర్ల ఆంటోనిదాస్, కొప్పిశెట్టి వెంకట్రావు, నడిశెట్టి వెంకట్రావు, పితాని మల్లేశ్వరి సారథ్యంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ దళితులకు జగన్ తీరని అన్యాయం చేశారని, వైసీపీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 27 పథకాలను రద్దు చేసిందన్నారు. దళితులపై దమనకాండ చేస్తూ ఎందరినో చంపి దళితులను నిరంకుసత్వంగా అణచివేసిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఎస్సీఎస్టీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఇవన్నీ జరగాలంటే ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని, టీడీపీ,జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని మీ ఓటును సైకిల్ గుర్తుపైనా, ఎంపీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైనా ఓటేసి గెలిపించాలని కోరారు. మజ్జి పద్మ, మత్యేటి ప్రసాద్, టేకిమూడి ఆదిలక్ష్మి, కడవలు దుర్గాప్రసాద్, రాణి ధనలక్ష్మి, లోకేశ్వరి, సీహెచ్ హరిత, శ్రీదేవి, ఎస్.సునీత, యూ.రవణమ్మ, బీ.రమణమ్మ కొమ్మోజు బీమశంకర్, బొగ్గుల దిబ్బయూత్, జనసేన నాయకులు బీర ప్రకాష్, పీత వెంకటలక్ష్మి, మట్టపర్తి రమదేవి, సత్యనారాయణమ్మ, బీజేపీ నాయకుడు అడపా వరప్రసాద్ పాల్గొన్నారు.


బొప్పాయి కాయలు కోస్తున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల


గోరంట్లకు, కుమార్తె శిరీషకు హారతులిస్తున్న మహిళలు


గోరంట్లను సత్కరిస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు అసోసియేషన్ సభ్యులు

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY





నేను మీ పవర్ స్టార్ : పిఠాపురం రోడ్ షోలో ప్రజలకు నమస్కరిస్తున్న పవన్

ఎండకు తాళలేక బాటిల్‌తో చెరకు రసం తాగుతున్న పవన్



జయహో పవన్ : పిఠాపురం నియోజకవర్గాన జనం జేజేలు

ఇదే మన గుర్తు..

పవన్.. పల్లెబాట

ఎండ మండుతున్నా .. పవనుడి రోడ్ షో

- 6 గంటలు 19 గ్రామాలు 41 కి.మీ
- ఊరూరా ఎదురుచూపులు
- అడుగుడుగునా నీరాజనం
- జేజేలు పలికి.. జన హారతి
- పూలదండలతో ఘన స్వాగతం

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్/పిఠాపురం రూరల్, ఏప్రిల్ 29: పవన్ పల్లె బాటపట్టారు.. ఓటర్లను కలుసుకునేందుకు మండుటెండలో జనసేనాని ఆరు గంటల పాటు ఏకధాటిగా రోడ్ షో నిర్వహించారు. ఎండ లెక్కచేయకుండా భారీగా తరలివచ్చిన జనసైనికులు, టీడీపీ, బీజేపీ కేడర్ ఆయనను అను సరించారు. 19 గ్రామాల మీదుగా ఆరు గంటల పాటు 41 కిలోమీటర్ల మేర రోడ్‌షో సాగింది. అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఇళ్లపైకి ఎక్కి చేతులూపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పంట పొలాల మీదుగా వస్తున్నప్పుడు రైతులు కాన్వాయ్ వద్దకు వచ్చి పవన్‌కు అభివాదం చేశారు. అందరికీ అభివాదం చేసుకుంటూ ప్రజలు, మహిళలు విసిరిన పూలదండలు స్వీకరిస్తూ, చిన్నారులను ఎత్తుకుని ముద్దాడుతూ, అభిమాని ఇచ్చిన మేకపిల్లను చేతితో పట్టుకుని, రగ్గు కప్పుకుని అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తూ పవన్ ముందుకు సాగారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని తన నివాసం నుంచి సోమవారం ఉదయం 10.20 గంటలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బుర్రా కృష్ణంరాజు, యువనేత గిరీష్‌వర్మలతో కలిసి పవన్ రోడ్ షో ఆరంభమైంది. వన్నెపూడి, కొడవలి సెంటర్ మీదుగా ధర్మవరం సెంటర్ నుంచి వెల్దుర్తి, పి.దొంతమూరు, బి.కొత్తూరు, పి.తిమ్మాపురం, గోకివాడ, జములపల్లి, నరసింగపురం, ఎల్ఎన్‌పురం-కోలంక, విరవాడ, విరవ-మంగితుర్తి, మల్లాం, జల్లూరు, ఎఫ్‌కేపాలెం-కందరాడ గ్రామాల మీదుగా కుమారపురం వరకు సాగింది. చెందుర్తి సెంటర్ వద్ద అభిమాని ఇచ్చిన మేకపిల్లను పవన్ ఎత్తుకుని వారు ఇచ్చిన రగ్గును కప్పుకున్నారు. వన్నెపూడి-కొడవలి సెంటర్ వద్ద జాతీయ రహదారి జనసంద్రమైంది. ధర్మవరం-వెల్దుర్తి రోడ్డులో కోల్డ్‌స్టోరేజీ కార్మికులు, జగనన్న కాలనీకి చెందిన ప్రజలు రోడ్ల మీదకు వచ్చి పవన్‌కు అభివాదం చేశారు. వర్మ స్వగ్రామం పి.దొంతమూరులో అపూర్వరీతిలో స్వాగతం లభించింది. ఇక్కడ బీజేపీ నాయకుడు ఒకరు ప్రచార వాహనం బానెట్ ఎక్కి డ్యాన్స్ చేయగా అతన్ని పవన్ ఆలింగనం చేసుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఒక్కటేనని, రాష్ట్రంలో 175 చోట్ల మూడు పార్టీలు పోటీలో ఉన్నట్టు భావించి పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు అక్కడ పోటీచేసే అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మ అందిస్తున్న సహకారం మరువలేనిదని, ఆయన త్యాగాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పవన్ తెలిపారు. వర్మను ఎమ్మెల్సీగా చట్టసభల్లోకి పంపే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. ఎల్ఎన్ పురంలో సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కందరాడ-ఎఫ్‌కేపాలెం సెంటర్‌లో జనసేన నేత డాక్టర్ పిల్లా శ్రీధర్, శివశంకర్ ఆధ్వర్యంలో పవన్‌కు భారీ గజమాల వేశారు.సాయంత్రం 4.20 గంటలకు రోడ్‌షో ముగించుకుని చేబ్రోలులోని నివాసానికి వెళ్లారు. అక్కడ నుంచి పవన్ గొల్లప్రోలు హెలిపాడ్‌కు సాయంత్రం 5.10 గంటలకు చేరుకుని పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు పర్యటనకు బయలుదేరి వెళ్లారు.



గెలిచిన తర్వాత ఇంటింటికీ వస్తా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని వినియోగంలోకి తెచ్చి పిఠాపురం నియోజకవర్గంలో రైతులకు పుష్కలంగా సాగునీరందిస్తామని ప్రకటించారు. ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. ఎన్నికల్లో విజయం తర్వాత వర్మతో కలిసి ప్రతి గ్రామం, ప్రతి వీధి తిరుగుతానని, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని చెప్పారు. విజయం మనదే.. అడగకుంటే అమ్మయినా పెట్టదు. అందుకే నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నా.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు, కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయశ్రీనివాస్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మా గ్రామానికి రావాల్సిందే

పవన్‌కల్యాణ్ తమ గ్రామంలోకి రావాల్సిందేనని విరవ గ్రామస్తులు పట్టుబట్టారు. విరవ గ్రామ ఎంట్రన్స్ వద్ద పవన్ ప్రచార వాహనాన్ని వారు నిలిపివేశారు.తమ గ్రామం మీదుగా వెళ్లాలని డిమాండ్ చేశారు. కనీసం ప్రసంగించాలని పట్టుబట్టారు. దీంతో సుమారు 20 నిమిషాలు పాటు పవన్ ప్రచార వాహనంతో పాటు నిలిచిపోయారు. పశ్చిమగోదావరి జిల్లాలో రెండు సమావేశాల్లో పాల్గొనేందుకు పవన్ వెళ్లాల్సి ఉందని అర్థం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వర్మ కోరారు. ఈలోగా పవన్ ప్రచార వాహనం దిగి కారులో మల్లాం వెళ్లిపోయారు.కొంతసేపటి తర్వాత ప్రచార వాహనం వెళ్లింది. అనంతరం మల్లాం నుంచి రోడ్‌షో కొనసాగించారు.



గుర్తుంచుకుంటా : అభిమాని ఇచ్చిన మేకపిల్లను ఎత్తుకున్న పవన్



జేజేలు : పిఠాపురం రోడ్ షోలో పవన్‌కు జేకొడుతున్న జనం



జెండాలు వేరు.. ఎజెండా ఒక్కటే..



జనహారతి : పవన్‌కు హారతిస్తున్న మహిళ



అభిమాన దండ : పవన్‌కు గజమాల



అంబేడ్కర్ మార్గదర్శి : పవన్‌కు చిత్రపటం



నువ్వేకావాలి : పవన్‌తో కరచాలనానికి పోటీ



చిన్నా అమ్మకు చెప్పు.. పవన్‌కు ఓటేయమని



వీళ్లే మన అభ్యర్థులు : కాంగ్రెస్ రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్‌లను పరిచయం చేస్తున్న వైఎస్ షర్మిల

జగనన్న ఐదేళ్లూ పడుకున్నాడు..!

- కుంభకర్ణుడైనా ఐదు నెలలే నిద్రపోతాడు
- ఇప్పుడు లేచి జగన్ సిద్ధం అంటున్నాడు..
- దేనికి సిద్ధమో నిలదీయండి
- పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ధ్వజం

కాకినాడ సిటీ/రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: కుంభకర్ణుడైనా ఐదు నెలలు నిద్రపోతాడు కానీ జగన్ మాత్రం ఐదేళ్ల పాటు పడుకున్నాడని పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాకినాడ, రాజమహేంద్రవరంల్లో షర్మిల రోడ్‌షో నిర్వహించారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాలేదన్నారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి కూడా జగన్ చేయలేదన్నారు. ప్రతి సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ అని అదీ తీసుకురాలేదన్నారు. మద్యపాన నిషేధం చేసి 2024 ఎన్నికలు వెళతానని చెప్పి మాట తప్పాడన్నారు. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఇది చాలదని కంటెయినర్లలో డ్రగ్స్ కూడా తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత కాలం బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారన్నారు. రాజశేఖర్‌రెడ్డి వారసుడు అని చెప్పి జగన్‌కు మీరంతా ఓట్లు వేశారు.. కానీ జగన్ బీజేపీతో రహస్య ఒప్పందం పెట్టుకున్నాడన్నారు. ప్రత్యేక హోదా, అమరావతి రాజధానిని తాకట్టు పెట్టారన్నారు. జగన్ ఇప్పుడు మళ్లీ సిద్ధం అంటున్నాడు.. దేనికి సిద్ధం అన్నా రూ.8 లక్షల కోట్లు అప్పులకా, బీజేపీతో అక్రమ పొత్తుకా, ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరం తాకట్టు పెట్టడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. కాకినాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాకారమవుతుందన్నారు. రాజమండ్రి ఎంపీగా గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్, రూరల్ అభ్యర్థిగా బాలేపల్లి మురళీధర్, రంచోడవరం సీపీఐ అభ్యర్థి రామారావును గెలిపించాలని కోరారు. కాకినాడ రోడ్‌షో అచ్చంపేట సెంటర్, సర్పవరం సెంటర్, భానుగుడి సెంటర్, మెయిన్‌రోడ్, జగన్నాథపురం వంతెన మీదుగా ఎంఎస్ఎన్ చార్టీస్ వరకు కొనసాగింది. అనంతరం ప్రత్యేక వాహనంలో దివాన్‌చెరువు నుంచి గామన్ బ్రిడ్జి మీదుగా కాతేరు, మల్లయ్యపేట, సీతంపేట మీదుగా ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానం సెంటర్‌కు చేరుకున్నారు. ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో భారీగా స్వాగతం పలికారు. రోడ్డుషో చేసుకుంటూ ఆర్యాపురం ఫైర్ స్టేషన్, పుష్కరాల రేవు, కోటగుమ్మం వద్దకు చేరుకుని అక్కడ ప్రసంగించారు. అడుగడుగునా ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



షర్మిల కోసం వెయిటింగ్ : రాజమహేంద్రవరం కోటగుమ్మం సెంటర్‌లో రాత్రయినా షర్మిల కోసం వేచిచూస్తున్న జనం

అసెంబ్లీల బరిలో అభ్యర్థులు వీరే! 7

ఉమ్మడి పశ్చిమ తుది జాబితా విడుదల



అప్పులు తీర్చలేక.. ఆయువు తీసుకున్నాడు!

అవసరాలకు అప్పులు చేశాడు.. ఏదోరకంగా తీర్చేద్దామనుకుంటూనే పీకల్లోతు మునిగిపోయాడు.. తీర్చేదారికానరాలేదు.. అప్పులు మాత్రం పెరిగిపోయాయి.. మరో వైపు అప్పులు ఇచ్చిన వాళ్ల వేధింపులు ఎక్కువయ్యాయి .. తట్టుకోలేకపోయా డు.. ఎటూ దారిలేదు.. చివరికి చావే శరణ్యమనుకున్నాడు.. అన్నకు ఫోన్ చేసి అప్పులు తీర్చలేక చనిపోతున్నట్టు చెప్పి పోలవరం కాల్వలో దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన నల్లజర్ల మండలం అనంతపల్లిలో జరిగింది. - వివరాలు 8లో

జగన్ వచ్చారు.. జనం పరార్!

- అంబాజీపేట సభకు భారీగా జనసమీకరణ
- జగన్ వచ్చిన వెంటనే వెనుదిరిగిన జనం
- మధ్యాహ్న సమయంలో సభపై ఆగ్రహం



ఇక ఉండలేం : జగన్ సభ నుంచి వెళ్లిపోతున్న జనం



అయ్యోపాపం : జగన్ సభ వద్ద దాహార్తి తీర్చకపోవడంతో పాన్‌షాప్ ఎదుట క్యూకట్టిన మహిళలు

అంబాజీపేట, ఏప్రిల్ 29: జగన్ వచ్చారు.. జనం వెళ్లిపోయారు.. జగన్ వస్తున్నారని నాయకులు పెద్ద ఎత్తున జనాన్ని తీసుకువచ్చారు. అయితే జగన్ వచ్చిన కాసేపటికే జనం నిరుత్సాహంతో వెనుదిరిగారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట సెంటర్‌లో పి.గన్నవరం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం సీఎం జగన్ ప్రచార సభ నిర్వహించారు. సీఎం జగన్ ఐదేళ్లలో సాధించిన అభివృద్ధి కంటే గత టీడీపీ ప్రభుత్వంపైనే ఎక్కువ విమర్శలు చేయడం విసుగుతెప్పించింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో పి.గన్నవరం నియోజకవర్గంలో పర్యటించి ఇచ్చిన హామీలను ఒక్కటీ నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలోనైనా పి.గన్నవరం నియోజకవర్గానికి కొత్త హామీలు కురిపిస్తారమోనని ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైంది. సీఎం జగన్ ఎన్నికల ప్రచారసభ సందర్భంగా అంబాజీపేట జడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు మధ్యాహ్నం 1.05 గంటలకు చేరుకున్నారు. అంబాజీపేట జంక్షన్ ఏర్పాటు చేసిన బస్సు వద్దకు చేరుకుని ప్రజలకు అభివాదం చేశారు. అయితే ప్రజలు జగన్‌ను చూసి నిమిషాల వ్యవధిలోనే వెనుదిరిగారు. సభకు వైసీపీ నేతలు భారీగా జనసమీకరణ చేశారు. పి.గన్నవరం నియోజకవర్గంతో పాటు అమలాపురం, కొత్తపేట, అమలాపురం, రాజోలు ప్రాంతాల నుంచి జనాన్ని తరలించారు. సభకు వచ్చిన జనానికి ఆహారం అందించడంలో వైసీపీ నేతలు విఫలమయ్యారు. ఒకపక్క ఎండ... మధ్యాహ్నం ఆకలి సమయం కావడంతో సభకు వచ్చిన జనం భోజనం కోసం అలమటించారు. వేసవితాపం అధికంగా ఉండడంతో తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను ఏర్పాటు చేసినా అవి పూర్తిస్థాయిలో అందలేదు. దీంతో ప్రజలు దాహార్తితో అల్లాడిపోయారు. సభకు వచ్చిన కొంతమంది సొమ్మసిల్లి పోడిపోయారు. సభకు వచ్చిన ఇరుసుమండ ఎంపీటీసీ బుడితి సత్యనారాయణమ్మ సొమ్మసిల్లిపడిపోయింది. దీంతో వైద్య సిబ్బంది సపర్యలు చేశారు. జగన్ సభకు వచ్చే మోటార్‌సైక్లిస్టులకు రూ.150 విలువైన పెట్రోల్ టోకెన్లు అందించారు. ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా మహిళలను సభకు రావాలని పార్టీ నేతలు ఆదేశించారు. ఉపాధి కూలీలను ఆటోల ద్వారా జగన్ సభకు తరలించారు. ఆటోలు, మోటార్‌సైకిళ్లను కిలోమీటర్ల దూరంలో పోలీసులు నిలిపివేయడంతో మహిళలు కాలి నడకన సభా స్థలానికి చేరుకున్నారు. సభ సందర్భంగా పోలీసులు కఠినంగా ఆంక్షలు విధించారు. అంబాజీపేట హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు సమీపంలోని కొర్లపాటివారిపాలెం వెళ్లేందుకు మోటార్ సైక్లిస్టులకు అనుమతి ఇవ్వకపోవడంతో స్థానిక యువకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. సభలో మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎమ్మెల్యేలు పాముల రాజేశ్వరీదేవి, గొల్లపల్లి సూర్యారావు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్, దొమ్మేటి సత్యమోహన్, నాయకులు స్టాలిన్‌బాబు, చెల్లుబోయిన శ్రీను, పేరి శ్రీను పాల్గొన్నారు.



ఎండకు అల్లాడిన జనం : వ్యాన్‌లో తెచ్చి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

గుర్తుల కేటాయింపులో వివాదం

- గాజుగ్లాసు పోలిన పెన్‌స్టాండు గుర్తు కేటాయింపునకు ప్రయత్నం
- వత్తాసు పలికిన పిఠాపురం వైసీపీ నేతలు
- అభ్యంతరం తెలిపిన జనసేన నేతలు నాగబాబు, అజయ్‌కుమార్
- చివరకు మరో గుర్తు కేటాయింపు

పిఠాపురం, ఏప్రిల్ 29: జనసేన గుర్తు గాజుగ్లాసును పోలిన పెన్‌స్టాండు గుర్తును మరో పార్టీ అభ్యర్థికి కేటాయించేందుకు ఎన్నికల అధికారులు చేసిన ప్రయత్నం వివాదాస్పదంగా మారింది. నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న గుర్తులు కాకుండా మరో గుర్తు కేటాయించాలంటూ సదరు అభ్యర్థి చేసిన దరఖాస్తును పరిగణలోకి తీసుకునేందుకు అధికారులు ప్రయత్నించడం నిబంధనలకు విరుద్ధమని, ఇది పలు అనుమానాలకు తావిస్తున్నదని జనసేన నేతలు ఆరోపించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. కాగా సదరు అభ్యర్థికి వైసీపీ నేతలు మద్దతుగా నిలవడం గమనార్హం. చివరకు ఆ అభ్యర్థికి మరో గుర్తు కేటాయించడంతో నాలుగు గంటల పాటు కొనసాగిన వివాదం సద్దుమణిగింది. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇక్కడ నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలపై తీవ్ర ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఉన్న 22 మంది అభ్యర్థులకు గానూ 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను సోమవారం ఉపసంహరించుకున్నారు.ఈ ప్రక్రియ అనంతరం గుర్తుల కేటాయింపు ప్రారంభమైంది. గుర్తులు కేటాయిస్తున్న క్రమంలో తెలుగు జనతా పార్టీ తరపున నామినేషన్ వేసిన పెద్దింశెట్టి వెంకటేశ్వరరావుకు గాజుగ్లాసు గుర్తును పోలిన పెన్‌స్టాండు గుర్తు కేటాయించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు, జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. అతను నామినేషన్ అఫిడవిట్‌తో పాటు బ్యాట్, టార్చ్‌లైటు, మైక్ గుర్తులు అడిగారని, అందులో పెన్‌స్టాండు లేనప్పుడు ఇప్పుడు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనిపై ఆర్వో రామసుందరరెడ్డి స్పందిస్తూ నామినేషన్ దాఖలు సమయంలో పొరపాటున ఆ గుర్తు అడగలేదని, దానిని కేటాయించాలంటూ లెటర్ ఇచ్చారని తెలిపారు. అలా ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరిస్తాయా అని నాగబాబు ప్రశ్నించారు. పొరపాటు జరిగిందని లేఖ ఇస్తే మొత్తం నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని తెలిపారు. ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, తాము ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమయంలో నిబంధనల ప్రకారమే తాము దరఖాస్తు ఇచ్చామని పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. అతనికి మద్దతుగా వైసీపీ నేతలు నిలిచారు. దీనితో రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారులు ఎన్నికల గుర్తుల కేటాయింపు నిబంధనలను పరిశీలించారు. నామినేషన్‌తో పాటు కోరిన గుర్తుల్లోనే కేటాయించాలని నిబంధనలో ఉన్నందున పెద్దింశెట్టి వెంకటేశ్వరరావుకు మైకు గుర్తు కేటాయిస్తున్నట్టు ఆర్వో తెలపడంతో వివాదం సమసింది. సుమారు నాలుగు గంటల పాటు ఈ విషయంపై పిఠాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉత్కంఠ నెలకొంది. గాజుగ్లాసు గుర్తుతో పోలిన పెన్‌స్టాండు గుర్తును కేటాయించడం ద్వారా పవన్‌కు పడే ఓట్లను చీల్చాలనే కుట్ర జరిగిందనే అనుమానం తమకు ఉందని నాగబాబు, అజయకుమార్ తెలిపారు. తాము గట్టిగా ప్రశ్నించడంతో ఆర్వో నిబంధనలు పరిశీలించి మరో గుర్తును కేటాయించారని చెప్పారు.ఇది తమ విజయంగా భావిస్తున్నామని వేములపాటి అజయకుమార్ తెలిపా రు.

పవన్ రోడ్‌షో వాయిదా

చిత్రాడ, గొల్లప్రోలు పట్టణాల్లో మంగళవారం జరగాల్సిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రోడ్‌షో వాయిదా పడినట్లు జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉండవిల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో మంగళవారం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పవన్ పాల్గొంటారని చెప్పారు.

తూర్పుగోదావరి
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం
ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

చంద్రబాబే సీఎం కావాలని ప్రజల కోరిక

టీడీపీ-జనసేన-బీజేపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి


రాగోలపల్లిలో ప్రచారం చేస్తున్న ముప్పిడి వెంకటేశ్వరరావు

తాళ్లపూడి, ఏప్రిల్ 29: ఒక్కచాన్సు అని ఓటేసి మోసపోయామని, అభివృద్ధి కావాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం ఆయన పోచవరం, తుపాకులగుడెం, రాగోలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని, గత ఎన్నికల్లో మద్యపాన నిషేధం చేస్తానని లేకుంటే ఓట్లు అడగనని చెప్పి మళ్లీ ఎన్నికల మేనిఫెస్టోను ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. చంద్రబాబు రూ.4 వేలు పింఛన్ ఇస్తామంటే, వైసీపీ రూ.3,500 దఫదఫాలుగా పెంచుతానని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో చలపాటి ప్రకాష్, అనపర్తి ప్రసాదు, కాకర్ల సురేష్, కొండేపాటి చౌదరి, కొండేపాటి రమేష్, పిట్టా రాము, కలిశెట్టి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

నేను చచ్చిపోతున్నా..

- నా బైక్ అమ్మి బాకీలు తీర్చండి!
- అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న యువకుడు


మర్రి ప్రవీణ్‌కుమార్ (ఫైల్ ఫొటో)

నల్లజర్ల, ఏప్రిల్ 29: నల్లజర్ల మండలం అనంతపల్లి సైఫాన్ బ్రిడ్జి నుంచి దూకి నభీపేటకు చెందిన మర్రి ప్రవీణ్‌కుమార్ ఆత్మహత్యకు పాల్పడినట్టు కుటుంబ సభ్యులు సోమవారం నల్లజర్ల పోలీసులకు సమాచారం అందించారు.వివరాలిలా ఉన్నాయి. మర్రి ప్రవీణ్‌కుమార్ వరి కోత మిషన్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. భార్య ప్రసన్న, తల్లిదండ్రులు పద్మ, గంగరాజు, అన్న రవితేజతో కలిసి నభీపేటలోనే ఉంటున్నాడు. సోమవారం ఉదయం తనకు ఫోన్ చేసి 'నాకు కొంతమంది వద్ద అప్పులున్నాయి, నేను లేకపోతే మీరెవరు అప్పు కట్టవద్దు. నా బైక్ అమ్మి బాకీలు తీర్చండి. అనంతపల్లి సైఫాన్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నాను. నా మృతదేహాన్ని తీసుకుని వెళ్లండి' అని చెప్పి ఫోన్ పెట్టేసినట్టు అన్న రవితేజ తెలిపారు. సైఫాన్ వద్దకు వెళ్లి చూడగా బైక్, సెల్‌ఫోన్, చెప్పులు ఉన్నట్టు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా ప్రవీణ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మోదీ పాలనలో పారిశ్రామిక రంగం నిర్వీర్యం

ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్


సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

నిడదవోలు, ఏప్రిల్ 29: కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేశారని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్ అన్నారు. నిడదవోలులోని యర్నగూడెం రోడ్‌లో పశువుల ఆసుపత్రి కూడలిలో ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఇప్టూ జిల్లా కమిటీ సభ్యుడు తీపర్తి వీర్రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గ్రీష్మకుమార్ మాట్లాడుతూ మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని నిర్వహించి పాలకులకు కార్మిక చైతన్యాన్ని తెలియజెప్పాలన్నారు. తీపర్తి వీర్రాజు, పామర్తి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల్లో నూతన పరిశ్రమలు స్థాపించి కార్మికులకు ఉపాధి కల్పిస్తుంటే, దేశంలో పాలకులు మాత్రం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఆలయాల నిర్మాణాలు, విగ్రహాల పేరిట వేలకోట్లు వృధాగా వ్యయం చేస్తున్నారన్నారు. ఖాయిలాపడ్డ పరిశ్రమలను చిన్న చిన్న బడ్జెట్ కేటాయింపులు ద్వారా పునః ప్రారంభించి కార్మిక ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాల్సిన పాలకులు మతం పేరిట ప్రజలను, కార్మికవర్గాలను విభజిస్తూ, కార్మిక, రైతాంగ హక్కుల హననానికి ఒడిగడుతున్న నేపథ్యంలో కార్మికవర్గం మే డే స్ఫూర్తిగా విజయవంతంగా ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో రవ్వ సురేష్‌కుమార్, నూతంగి రమేష్, మల్లిడి రామిరెడ్డి, పిచ్చా సూర్యకిరణ్, కోనేటి మల్లేశ్వరరావు, గాలి గనిరాజు, రావి వరహాలస్వామి పాల్గొన్నారు.

నిడదవోలులో ఉచిత వైద్య శిబిరం

నిడదవోలు, ఏప్రిల్ 29: నిడదవోలులో రోటరీక్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో పొన్నా సుబ్రహ్మణ్యశర్మ ఆర్థిక సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గాంధీనగర్ కంటి ఆసుపత్రి రోడ్‌లో పార్క్ వద్ద డాక్టర్ కొల్లేపర శ్రీవిద్య 105 మందికి షుగర్, బీపీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొన్నాబత్తుల రామారావు, గుంటిపల్లి శివకుమార్, కొత్తపల్లి నాగేశ్వరరావు, చిక్కాల రాజా, ఎం. చిట్టిబాబు, శ్రీనివాస్, పాపారావు, షరీఫ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకం

- ఓటరుకు భద్రత కల్పించడం విధి
- పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా


సమావేశంలో మాట్లాడుతున్న దీపక్ మిశ్రా

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకమని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునే వాతావరణ కల్పించడం ప్రభుత్వ యంత్రాంగం విధి అని సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర పోలీసు ప్రత్యేక అబ్జర్వర్ దీపక్ మిశ్రా పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎస్పీ జగదీశ్ తదితర అధికారులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిశ్రా మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా ఓటు వేసేలా పోలీసు వ్యవస్థ విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల్లో నిర్వహించే విధులు ఎంతో కీలకమన్నారు. ఎలాంటి భేదభావాలు లేకుండా పోలీసులు పని చేయాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ముందస్తుగా ప్రణాళిక ప్రకారం భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ, హోమ్ ఓటింగ్‌పై తీసుకున్న చర్యలపై పలు సూచనలు చేశారు. ఫేక్ న్యూస్ విషయంలో తక్షణం స్పందించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా తీసుకున్న చర్యల గురించి మిశ్రాకు కలెక్టర్ మాధవీలత వివరించారు. ఎస్పీ జగదీశ్ మాట్లాడుతూ జిల్లాలో 175 పోలింగ్ కేంద్రాల లొకేషన్స్‌లో 405 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. తగు విధంగా భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇప్పటికే 88 నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేశామని, బైండోవర్‌కి సంబంధించి 943 కేసులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై 29 కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో ఆదనపు డీజీపీ శంకబ్రత బాగ్చి, జేసీ తేజ్‌భరత్, జిల్లా ఎన్నికల పరిశీలకుడు అరవింద్, వ్యయ పరిశీలకులు రోహిత్‌నగర్, జై అరవింద్, నితిన్ కురియన్, అదనపు ఎస్పీ అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల భవిష్యత్ చంద్రబాబుదే గెలుపు


ద్విసభ్య కమిటీకి సంఘీభావం తెలుపుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

- బాబుతోనే విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు
- అందుకే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతు
- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

కొవ్వూరు, ఏప్రిల్ 29: మాదిగల భవిష్యత్ చంద్రబాబుదే గెలుపు అనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరులోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంటమణి రామకృష్ణారావు, సూరపనేని చిన్నిలకు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో ప్రచారం ముగించుకుని ఉభయ గోదావరి జిల్లాలకు వచ్చామన్నారు. మాదిగ, ఉపకులాలు అభివృద్ధి చెందాలంటే వర్గీకరణ జరగాలని, 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ చేయడం ద్వారా సుమారు 22,500 మంది తమ జాతి ప్రజలకు ఉద్యోగాలొచ్చాయన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి నవరత్న పథకాలకు వాడారన్నారు. దళితుల 27 పథకాలు రద్దుచేయడంతో ఉపాధి, ఉద్యోగ, విద్యావకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఏపీలో డాక్టర్ సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు దళితులపై దాడులు అధికంగా జరిగాయన్నారు. నా ఎస్సీలు అంటూనే దళితులకు భద్రత లేకుండా చేశారన్నారు. జగన్ మరలా అధికారంలోకి వస్తే మాల, మాదిగలు బానిసలుగా మారుస్తారన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో గెద్దం శ్రీనును చంపేస్తే హోం మంత్రి తానేటి వనిత ఏం చేయలేక పోయిందని, ఏ కారణాలు లేకుండా కేసును మూసివేశారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, అగ్రవర్ణాలలో పేదలకు మేలు జరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. అందుకే ఎన్డీఏ కూటమికి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. మాదిగల భవిష్యత్ చంద్రబాబుదే గెలుపు అనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్నామన్నారు. 29 ఎస్సీ నియోజకవర్గాల్లో పదింటికి మాత్రమే వైసీపీ సీట్లు ఇచ్చి మాదిగలకు అన్యాయం చేసిందన్నారు. కార్యక్రమంలో సీమాంధ్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య, నవ్య మాదిగ చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్రాధ్యక్షుడు వెజెండ్ల సుబ్బారావు, బేడ, బుజగ జంగాల సంఘం రాష్ట్రాధ్యక్షుడు వనం నాగేశ్వరరావు, చెట్టే సుజనరావు, ముమ్మిడి రమణ, మర్రి శోభన్బాబు పెనుమాక జయరాజు, డేగల రాము, కొప్పాక విజయ్‌కుమార్, వరిగేటి కాంతరాజు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- టీడీపీ రాష్ట్ర క్యాంపెయినర్ వంగవీటి రాధా


దేవరపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వంగవీటి రాధాకృష్ణ

దేవరపల్లి, ఏప్రిల్ 29: రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర టీడీపీ క్యాంపెయినర్ వంగవీటి రాధా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరపల్లి మండలంలో రోడ్డుషోలో టీడీపీ నాయకులు వంగవీటి రాధాకృష్ణ, జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, కూటమి నియోజకవర్గ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, జనసేన ఇన్‌చార్జ్ సువర్ణరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుషో బంధపురం, దేవరపల్లి, రామన్నపాలెం, కొత్తగూడెం, దూమంతనగూడెం, కృష్ణంరాజుపాలెం, యర్నగూడెం, త్యాజంపూడి గ్రామాల్లో జరిగింది. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ విజన్ ఉన్న వ్యక్తి చంద్రబాబు అని, ప్రజలకు మంచి చేసే వ్యక్తి పవన్‌కల్యాణ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజాసంక్షేమంతో పాటు రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజుకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ రాష్ట్ర శ్రేయస్సు కోసం ఎన్‌డీఏ కూటమిని గెలిపించాలన్నారు. కూటమి మేనిఫెస్టోను ప్రజల్లోకి నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్లాలన్నారు. మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రజారాజ్యం రావాలంటే సైకో సీఎం జగన్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. డి.సువర్ణరాజు మాట్లాడుతూ కూటమి విజయం కోసం, ఎన్‌డీకే కూటమి కలవడానికి తన సీట్లు తగ్గించుకుని బీజేపీ, టీడీపీ, జనసేన కలిసేలా పవన్‌కల్యాణ్ చేసిన కృషి మరువలేమన్నారు. కార్యక్రమంలో సుంకర దుర్గారావు, గన్నమని హరికృష్ణ, కాట్రు భీమరాజు, యాగంటి వెంకటేశ్వరరావు, గద్దే సుబ్రహ్మణ్యం, యాగంటి శ్రీనివాస్, ఉప్పులూరి రాంబాబు, అనిశెట్టి గంగరాజు, కాట్నం గణేష్, సత్తిబాబు, శివనాగరాజు, ఖైలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్

4వ తేదీ వరకూ ధవళేశ్వరంలో నిర్వహణ

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ సప్లిమెంటరీ విద్యార్థులకు(ఐపీఈ ఫిబ్రవరి-2024లో హాజరుకాని వారితో సహా) మే 1నుంచి 4వరకూ ధవళేశ్వరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎన్‌ఎస్‌వీఎల్ నరసింహం తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ, మళ్లీ 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. ధవళేశ్వరంలో తప్ప జిల్లాలోని మరెక్కడా ప్రాక్టికల్స్ నిర్వహించడం జరగదని.. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్స్ గమనించి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సమాచారం ఇచ్చినట్టు నరసింహం చెప్పారు.

సెక్టారు అధికారులకు హోం ఓటింగ్‌పై శిక్షణ



సెక్టార్ అధికారులకు శిక్షణను అందిస్తున్న ఆర్వో శ్రీవాస్తవ

కొవ్వూరు, ఏప్రిల్ 29: కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం సెక్టారు అధికారులు, తహశీల్దార్, హోం ఓటింగ్ బృందాలకు హోం ఓటింగ్‌పై శిక్షణా తరగతులు నిర్వహించారు. కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలో (85 సంవత్సరాలు పైబడినవారు, పీడబ్ల్యూడీ ఓటర్లు) 132 మంది హోం ఓటర్లను గుర్తించామన్నారు. వారందరికీ మే 2,3 తేదీల్లో హోం ఓటింగ్ బృందాలు ఇంటికి వెళ్లి ఓటు హక్కు అందించనున్నట్టు చెప్పారు. హోం ఓటింగ్ బృందంలో ఐదుగురు సభ్యులు (ఇద్దరు పోలింగ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్, పోలీసు) సభ్యులుగా ఉంటారన్నారు. ఓటర్లకు ముందస్తుగా బీఎల్‌వోల ద్వారా సమాచారం అందిస్తామన్నారు. హోం ఓటింగ్‌లో ఓటర్లకు ఓటు హక్కు ఎలా అందించాలి, ఏమేమి జాగ్రత్తలు పాటించాలి, ఓటింగ్ చేయించే విధానాలపై అవగాహన కల్పించినట్టు రిటర్నింగ్ అధికారి చెప్పారు.

పింఛన్ల కోసం సచివాలయాలకు రావద్దు

కొవ్వూరు గోపాలపురం, ఏప్రిల్ 29: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పింఛన్ల కోసం ఎవ్వరు సచివాలయాల వద్దకు రానవసరం లేదని కొవ్వూరు ఎంపీడీవో కె.సుశీల, గోపాలపురం ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మే 1న పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శుల ద్వారా రెండురకాలుగా పింఛను పంపిణీ చేస్తామన్నారు. కొవ్వూరు మండలంలో 10325 మంది లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 7320 మందికి నేరుగా ఆధార్‌లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాకు సొమ్ము జమ చేస్తామన్నారు. దివ్యాంగులు, అనారోగ్యంతో లేవలేని వారు, సైనిక కుటుంబాలు 3005 మందికి సచివాలయ ఉద్యోగులు డోర్ టు డోర్ పింఛను పంపిణీ చేస్తారన్నారు. సాంకేతిక కారణాలతో ఎవ్వరికైనా బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ కాకపోతే అటువంటి వారిని గుర్తించి మే 3వ తేదీ నుంచి 5వ తేదీలోగా సచివాలయ సిబ్బంది ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేస్తారన్నారు.

టీడీపీ నాయకుడు సత్యనారాయణ మృతి



నల్లజర్ల, ఏప్రిల్ 29: నల్లజర్ల మండలం పడమర చోడవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, ఆంధ్రజ్యోతి పేపరు ఏజెంట్ మద్దిపాటి సత్యనారాయణ(80) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థివదేహంపై జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు టీడీపీ జెండా కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్, పసుమర్తి రతీష్, ఏలేటి సత్యనారాయణ, తాతిన సత్యనారాయణ, సర్పంచ్ పెండ్యాల హిమబిందు, చందు, ఉప్పు నరేష్ ఉన్నారు.

దుప్పలపూడిలో రెండు తాటాకిళ్లు దగ్ధం

అనపర్తి ఏప్రిల్ 29: మండలంలోని దుప్పలపూడిలో ఆదివారం అర్థరాత్రి దాటాక జరిగిన అగ్ని ప్రమాదంలో రెండిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు, బాధితుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పెనుముచ్చు వీర్రాజు కుటుంబంలో తెల్లవారితే కుమార్తెను పెండ్లి కుమార్తెను చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంతలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పెండ్లి కోసం అప్పు తెచ్చిన రూ.2.30 లక్షల నగదుతోపాటు బీరువాలో ఉంచిన బంగారు ఆభరణాలు అగ్నికి ఆహుతయ్యాయి.

రాష్ట్రం కోసం ఢిల్లీలో రుద్రరాజు దీక్ష

- పీసీసీ రాష్ట్రాధ్యక్షురాలు షర్మిళారెడ్డి..
- రాజమహేంద్రవరంలో రోడ్‌షో


గిడుగును కలిసిన ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: రాజమహేంద్రవరం కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేస్తున్న గిడుగు రుద్రరాజు చాలా మంచివాడని, రాష్ట్రం కోసం ఢిల్లీలో దీక్ష చేసిన నాయకుడని, ఆయన్ను గెలిపించండి అని పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరం ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రోడ్డు షోలో ఆమె మాట్లాడారు. రాజమహేంద్రవరం ఎంపీగా రుద్రరాజును గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతారన్నారు. అనంతరం రుద్రరాజు మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగింది తప్పితే ఈ పదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. నన్నయ యూనివర్శిటీ, ఎయిర్ పోర్ట్, నాలుగో బ్రిడ్జి నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు పార్టీ కార్యాలయంలో గిడుగురుద్రరాజు కలిసి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ రంగ సంస్థలోనే ఎల్ఐసీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత జగ్గంపేట

రంగంపేట, ఏప్రిల్, 29: మండలంలోని వడిశలేరులో నిర్వహిస్తున్న బుల్లిదొర, రవి కుమార్ మెమోరియల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా జగ్గంపేట జట్టు నిలిచింది. ఈ నెల 6న ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 42 టీమ్‌లు పాల్గొన్నాయి. సోమవారం సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వడిశలేరు టీమ్‌పై జగ్గంపేట టీమ్ విజయం సాధించింది. విజేత జట్టుతోపాటు రన్నర్ టీమ్ వడిశలేరుకు నగదు బహుమతులు అందజేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

మైనార్టీల పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్
- 500 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక


టీడీపీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: రాజమహేంద్రవరం 31,32, 38 డివిజన్లకు చెందిన సుమారు 500 పైబడి వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో జరిగిన కార్యక్రమాలకు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పార్టీలోకి చేరిన మైనార్టీ, ఎస్సీ నాయకులను, కార్యకర్తలను పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మైనార్టీలకు సీఎం జగన్ దూరం చేసిన దుల్హన్ పథకాన్ని, సంక్షేమాన్ని చేరువ చేస్తామన్నారు. రంజాన్ తోఫాలను పునరుద్ధరిస్తామన్నారు. ఎస్సీ సంక్షేమ పథకాలు సమృద్ధిగా అందిస్తామన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌తో సహ విదేశీ విద్యను అందిస్తామన్నారు. ఆయా వర్గాల అభివృద్ధి కూటమి కట్టుబడి వుందన్నారు. కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని, చంద్రబ్యాబును సియం చేసుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా వుంటుందన్నారు.

ఒక్కచాన్స్ ఇచ్చినందుకు సర్వనాశనం చేశాడు

ఒక్కచాన్స్ అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, జనసేన ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక 14వ డివిజన్‌లో ఆదిరెడ్డి, అనుశ్రీ, 22వ డివిజన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిలు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పర్యటించారు. చిరువ్యాపారులను, కార్మికులను, కూలీలను, గృహిణులను స్వయంగా కలిసి సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఆదిరెడ్డి వాసు రూపొందించిన లోకల్ మెనిఫెస్టో కరపత్రాలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశాడన్నారు. డబ్బుల కోసం ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ధ్వజమెత్తారు. అలాగే రాజమహేంద్రవరం సుందరీకరణకు, అభివృద్ధికి తేడా తెలియని ఎంపీ మార్గాని భరత్‌రామ్ వంటి వారు రాజకీయాలకు పనికిరారని, ప్రజా ప్రతినిధులుగా అస్సలు పనికి రారని అన్నారు. ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపైన, ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అన్నివర్గాలు నిర్వీర్యం

- టీడీపీ కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు
- పలుచోట్ల కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం


తాళ్లపూడి: పెద్దేవంలో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పెండ్యాల అచ్చిబాబు

కొవ్వూరు, ఏప్రిల్ 29: వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అన్నివర్గాలను నిర్వీర్యం చేసిందని టీడీపీ కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి అన్నారు. సోమవారం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూరపనేని చిన్న ఆధ్వర్యంలో పట్టణంలోని 13,15,18 వార్డుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పర్యటించారు. 5 వార్డులో తెలుగు మహిళలు తాళ్లూరి రత్నకుమారి, సూరపనేని లత, సూరపనేని సీతారత్నం, కాకర్ల సుజాత ఇంటింటికీ వెళ్లి కుంకుమ బొట్టుపెట్టి కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. 3,14 వార్డుల్లో ముప్పిడి వెంకటేశ్వరరావు కుమారుడు ముప్పిడి ధరణ్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్‌గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, పొట్రు మురళీ, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, పెనుమాక జయరాజు, మద్దుల సత్యనారాయణ, కాకర్ల సత్యనారాయణ, బిక్కిన రమేష్, గెల్లా కేశవ, వేమగిరి వెంకట్రావు, ఆబోతు వినోద, కొక్కిరిపాటి వెంకటేష్ పాల్గొన్నారు.

తాళ్లపూడి: తాళ్లపూడిలో ముప్పిడి సుజాత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. దగ్గుబాటి పురందేశ్వరిని, ముప్పిడి వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావు, మైగాపుల సంపతి, పేరూరి తాతారావు, కలిశెట్టి నాయుడు, అయితం మణికంఠ, నామన రవి పాల్గొన్నారు. అన్నదేవరపేటలో అల్లూరి విక్రమాదిత్య బాబును మళ్లీ రప్పిద్దాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన భవిష్యత్ మన చేతుల్లో ఉందని, అందరూ సైకోను పంపించి చంద్రబాబును, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, తొండెపు భరత్, చెవ్వూరి బంగారాజు, ఎలుబండి బాలకృష్ణ పాల్గొన్నారు.

పెద్దేవంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం.. మండలంలోని పెద్దేవం గ్రామంలో టీడీపీ కార్యాలయాన్ని సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు ప్రారంభించారు. సోమవారం సాయంత్రం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి విజయానికి పనిచేయాలని, టీడీపీ కార్యక్రమాల నిర్వహణకు వీలుగా ఉండేందుకు గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక వలంటీర్ల జీతాన్ని రూ.10 వేలు చేస్తామని చంద్రబాబు ప్రకటించారని, వైసీపీ నాయకుల మాటలతో రాజీనామాలు చేసి భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని చెప్పారు. కార్యక్రమంలో అల్లూరి విక్రమాదిత్య, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కోడి శంకరం, బోడపాటి గంగరాజు, తిగిరిపల్లి గోపి, నామన బూరయ్య, సురేష్, తిగిరిపల్లి కనకరత్నం పాల్గొన్నారు.

చాగల్లు: మండలంలోని చిక్కాల, చిక్కాలపాలెం గ్రామాల్లో ముప్పిడి వెంకటేశ్వరావు రోడ్‌షో నిర్వహించారు. ప్రచార వాహనంలో స్థానిక నాయకులతో కలిసి నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ తనకు సైకిల్ గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి పురందరేశ్వరికి కమలం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆళ్ల హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, కరుటూరి సతీష్, కొఠారు అశోక్‌బాబా, వై.అబ్బులుచౌదరి, చిటికెన పెంటారావు, పీవీ సత్యనారాయణ, పిల్లి శ్రీనివాసరావు, కేతా సత్యనారాయణ, కె.రామ్మూర్తి పాల్గొన్నారు.

పెరవలి: కూటమి అభ్యర్థులకు మద్దతుగా మండలంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం నడిపల్లి, కానూరు, తీపర్రు, పెరవలి, మల్లేశ్వరం, అన్నవరప్పాడు, ఖండవల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్‌కు, ఎంపీ అభ్యర్థి పురందేశ్వరికి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఉండ్రాజవరం: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్‌ను, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిని గెలిపించాలని కోరుతూ మండలంలోని వేలివెన్ను, కాల్ధరి గ్రామాల్లో మూడు పార్టీల నాయకులు ప్రచారం చేశారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్రం బాగుపడాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. కార్యక్రమాల్లో వేలివెన్ను సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఈర్పిన సత్యనారాయణ, చిట్టూరి సూర్యనారాయణ పాల్గొన్నారు. అలాగే వేలివెన్నులో ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బూత్ వారియర్స్ సమావేశం నిర్వహించారు.

వేసవి శిక్షణా తరగతులు

రాజమహేంద్రవరం కల్చరల్ ఏప్రిల్ 29: స్థానిక దానవాయిపేటలోని ఎస్‌పీఎస్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో మే 3నుంచి జూన్ 3వరకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు అకాడమీ డైరెక్టర్ అమీర్ ఓ ప్రకటనలో తెలిపారు. తరగతుల్లో గాత్రం వీణ, వయోలిన్, ఫ్లూట్, కీబోర్డు, గిటార్, మండలిన్, మౌత్ ఆర్గాన్, మృదంగం, తబల, కాంగో, రిథమ్, ప్యాడ్స్ జాజ్ డ్రమ్స్ మొదలైన క్లాసికల్, వెస్ట్రన్ పద్ధతుల్లో నేర్పించనున్నట్టు చెప్పారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇచ్చి ప్రత్యేక ప్రదర్శనకు అవకాశం కల్పిస్తామన్నారు. తెలుగు, ఆంధ్రా యూనివర్శిటీలు నిర్వహించే సంగీత పరీక్షలకు శిక్షణనిస్తామన్నారు. వివిధ విభాగాల్లో గాయనీగాయకుల కోసం ఉచిత ఎంపిక జరుగుతుందని, ఇతర వివరాలకు సెల్.9441448920ను సంప్రదించవచ్చని తెలిపారు.